neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త


తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 21 ఆదివారం జూన్ 2026 సంపుటి : 19 సంచిక :280 పేజీలు 12 వెల : 5/-

## యోధ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు

వాషింగ్టన్,జూన్20నీలగిరి వార్త



లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్యల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మధ్య తీవ్ర విభేదాలు తలెత్తినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నెతన్యాహుపై ట్రంప్ ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన్ను యోధ ప్రధానమంత్రిగా అభివర్ణిట్రంప్ మాట్లాడారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. అమెరికా, ఇజ్రాయెల్‌ల మధ్య చక్కటి పోరాటం జరిగిందన్నారు.



# బాల్య వివాహాలు లేని తెలంగాణ కోసం కృషి

- బాలలహక్కుల పరిరక్షణ కమిటీ కృషి చేయాలి
- సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క సూచన

హైదరాబాద్,జూన్20నీలగిరి వార్త

తెలంగాణను బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మంత్రి సీతక్క సూచించారు. అలాగే పిల్లల రక్షణ చర్యలను మరింత బలోపేతం చేయడం, పిల్లలపై జరుగుతున్న దుర్వినియోగం మరియు పోక్సో కేసులను తగ్గించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య మరియు సక్షమ్ అంగన్‌వాడీ కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ అధ్యక్షురాలు సీతా దయాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# అభివృద్ధి పనులు...

- రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మోడీ ప్రకటన
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలసి ప్రారంభించిన ప్రధాని
- ముర్ము స్వగ్రామం పహాడ్‌పూర్‌ను సందర్శించిన మోడీ
- అభివృద్ధి చేసి సోలార్ విలేజ్‌గా మారుస్తామని ప్రకటన

భువనేశ్వర్,జూన్20నీలగిరి వార్త :

ఒడిషా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో జరిగిన 'వికాస్ రా ధారా, ఒడిశా సారా' బహిరంగ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సర్వతో ముఖా భివృద్ధి కోసం దాదాపు రూ.47,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం రోజే ఈ కార్యక్రమం జరగడం విశేషం.






## సర్ ప్రక్రియతలో అప్రమత్తం కావాలి

- ఓట్లు తొలగిపోకుండా జాగ్రత్త పడాలి
- కార్యకర్తలకు మంత్రి తుమ్మల హితవు

ఖమ్మం,జూన్20నీలగిరి వార్త :

సర్‌పై అప్రమత్తంగా లేకపోతే అనేక రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

...మిగతా 2 లో...



## మోనాలిసా దంపతులకు రక్షణ

- పోలీసులను ఆదేశించిన

# త్వరలోనే వేములవాడ బైపాస్ రోడ్డుకు సరికొత్త వెలుగులు..

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో వేములవాడ అభివృద్ధి
- పనుల పురోగతిని కమీషనర్ లోకేష్ తో పరిశీలించిన చైర్మన్ పుల్కం రాజు
- ప్రమాదాల నివారణకే బైపాస్ రోడ్డులో విద్యుత్ దీపాలు
- పట్టణాభివృద్ధే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పన..
- నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్న మున్సిపల్ చైర్మన్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగానే రహదారుల ఆధునీకరణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, కృషితో పట్టణ బైపాస్ రోడ్డులో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సెంటర్ లైటింగ్ ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనుల పురోగతిని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బైపాస్ రోడ్డు పొడవునా జరుగుతున్న విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వైరింగ్ పనులను వారు దగ్గరుండి వీక్షించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అక్కడ ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.?రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడా నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా, అత్యాధునిక సాంకేతికతతో, నిర్ణీత గడువులోగా పనులన్నీ ముగించి వెలుతురును అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. బైపాస్ రోడ్డులో సెంటర్ లైటింగ్ అందుబాటులోకి వస్తే చీకటి కారణంగా జరిగే రహదారి ప్రమాదాలు పూర్తిగా తగ్గుముఖం పడతాయని, వాహనదారులకు మెరుగైన వెలుతురు లభించి ప్రయాణం ఎంతో సురక్షితంగా మారుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. పట్టణ ప్రజలతో పాటు వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో త్వరలోనే ఈ పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని మున్సిపల్ చైర్మన్ వివరించారు.

## పాఠశాలలకు జూలై 10 వరకు సెలవులు ప్రకటించాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వడ్ల రాజు

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

వర్షాకాలం ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా వర్షాలు లేక ఎండలు భగ భగ మంటూ తీవ్రంగా మండిపోతున్నాయి. ఈ ఎండలలో విద్యార్థులు స్కూళ్లకు వెళ్లాలంటే చాలా ఇబ్బంది గురవుతున్నారు. అందుకు జూలై 10 వరకు పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వడ్ల రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.



# ఇంటి పెరట్లోని మామిడి చెట్టుతో కాసుల పంట పండిస్తున్న యజమాని

**దేవరకొండ నీలగిరి వార్త**



సాధారణంగా మామిడి తోటలు అంటేనే ఎకరాల కొద్దీ విస్తీర్ణంలో ఉంటాయని భావిస్తాం. కానీ, ఒకే ఒక్క మామిడి చెట్టు ఇంటి పెరట్లో ఉండి, ఏటా రూ. 40,000 పైగా ఆదాయాన్ని అందిస్తోందంటే నమ్మశక్యంగా లేదు కదూ! దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి కాలనీకి చెందిన భీమా నాయక్ తన పెరట్లోని మామిడి చెట్టుతో ఈ అద్భుతాన్ని సాకారం చేశారు. భీమా నాయక్ లక్ష్మి తన ఇంటి నిర్మాణ సమయంలో ఎంతో ఇష్టంగా ఈ మామిడి మొక్కను నాటారు. నాటిన మొక్క నేడు మహావృక్షమై, ఇంటికి ఆదాయ సిరులను అందిస్తోంది. అద్భుతమైన దిగుబడి: ఈ ఏడాది సదరు మామిడి చెట్టుకు సుమారు 15,000 కాయలు కాశాయి. ?ఆదాయం: ఈ కాయలను విక్రయించడం ద్వారా భీమా నాయక్ రూ. 40,000 కంటే ఎక్కువ ఆదాయాన్ని పొందారు. సేంద్రియ సాగు: ఈ విజయానికి రహస్యం ఆయన అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులే. రసాయన ఎరువులకు బదులుగా, ఏటా కేవలం ఆవు మూత్రం పేడను మాత్రమే ఎరువుగా వాడుతూ చెట్టును ఆరోగ్యంగా పెంచుతున్నారు. తక్కువ స్థలంలోనే సేంద్రియ పద్ధతులతో అధిక దిగుబడిని సాధించవచ్చని భీమా నాయక్ నిరూపించారు. తోటపనిపై ఆసక్తి ఉన్నవారికి, ఇంటి పెరట్లో మొక్కలు పెంచేవారికి ఈయన కథ ఒక చక్కని ప్రేరణగా నిలుస్తుంది.



# జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**నేరడుగొమ్ము నీలగిరి వార్త**

విద్య ద్వారానే ఉన్నతమైన శిఖరాలను అధిరోహించుకునే అవకాశం ఉంటాయని నేరేడుగొమ్ము సర్పంచ్ పులికంటి సుధాకర్ అన్నారు. శనివారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని నేరడుగొమ్ములోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాలని ప్రభుత్వం విద్య అభివృద్ధికి కృషి చేస్తూ అనేక రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ తెలంగాణ పబ్లిక్ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. తన ప్రతి జన్మదిన నాలుగు గోడల మధ్యన కాకుండా నలుగురిలో జరుపుకోవాలని సంకల్పంతో పేద విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలు పాటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎస్ ఏ రజాక్

**మద్దిరాల నీలగిరి వార్త జూన్ 21**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో బిఆర్ఎస్ పార్టీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు ఎస్ఏ రజాక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను పాటిస్తూ క్యాబినెట్ మీటింగ్ లో కేంద్ర ప్రభుత్వం మీద నెపం పెట్టి కేంద్రం రైతుల వద్ద ఎంత ధాన్యం ఖరీదు చేస్తే మా ప్రభుత్వం అంతే ధాన్యం మాత్రమే ఖరీదు చేస్తాము మిగతా ధాన్యం మాకు సంబంధం లేదు అని మాట్లాడుతున్నారు అదేవిధంగా రైతు భరోసా తూతూ మంత్రంగా వేసంగి రెండు ఎకరాలకు మాత్రమే ఇచ్చి ఇప్పుడు మళ్ళీ వానాకాలం రైతు భరోసా వేస్తామని రైతులను మభ్యపెడుతున్నారు పెన్షన్లు కూడా రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక నెపంతో రెండున్నర లక్షల పెన్షన్లను రద్దు చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కె టి ఆర్ ఆదేశానుసారం ఈరోజు అన్ని మండల కేంద్రాలలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది రాబోయే రోజుల్లో ఇదేవిధంగా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే ప్రధాన ప్రత్యక్షంగా బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల పక్షాన నిలిచి ఉద్యమం చేయుటకు పార్టీ శ్రేణులు సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి వడ్డానం మధుసూదన్ రాంపాక నాగరాజు మల్లు కళింగ రెడ్డి మునగాల భాస్కరరావు జిలకర చంద్రమౌళి ఆంగోత్ జలంధర్ నవీల మల్సూరు గాడిదల లింగరాజు వెన్నమల్ల జలంధర్ బూర్గుల భాను మేకల అరుణ్ సిల్వేరు లింగయ్య ఎల్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





**నాంపల్లి నీలగిరి వార్త జూన్ 20**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో విద్యార్థులతో ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా యోగా ఆసనాలు, ప్రాణాయామాలు చేసి యోగా యొక్క విశిష్టతను చాటిచెప్పారు.

గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ యోగ సాధన ద్వారా రోజువారీ జీవితంలో ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన జీవితాన్ని ఎలా సాగించవచ్చో తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రతిరోజు యోగా సాధన చేయాలని సూచించారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు శారీరకంగా దృఢంగా, మానసికంగా ప్రశాంతంగా ఉండాలంటే యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగా మాస్టర్ బోడ సాయిరాం ఆధ్వర్యంలో ముందుగా శరీరాన్ని సిద్ధం చేసే వార్మ్-అప్ వ్యాయామాలు నిర్వహించారు. అనంతరం తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, భుజంగాసనం, వజ్రాసనం, పద్మాసనం వంటి వివిధ యోగా ఆసనాలను అభ్యసించారు. అలాగే ప్రాణాయామం, అనులోమ-విలోమం, భ్రమరి వంటి శ్వాస వ్యాయామాలను చేసి యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలికి యోగా ఎంతగానో దోహదపడుతుందనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సామల వెంకటేశ్వర్లు, ప్రైమరీ ప్రిన్సిపల్ చిలుకూరి రామేశ్వరి , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఫెర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్ షాపు లైసెన్సు సస్పెండ్

**మద్దిరాల నీలగిరి వార్త జూన్ 21**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో స్వర్ణ ఫెర్టిలైజర్స్ మరియు ఫెస్టిసైడ్స్ షాపు లైసెన్సును శనివారం సస్పెండ్ చేయడం జరిగినది మద్దిరాల మండల కేంద్రంలో స్వర్ణ ఫెర్టిలైజర్ మరియు పెస్టిసైడ్స్ షాపు యజమాని అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్నట్లు రైతుల నుండి ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి తుంగతుర్తి ఏడిఏ రమేష్ బాబు మరియు మండల వ్యవసాయ అధికారిని మనీషా రూహి తో కలిసి స్వర్ణ ఫర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్ షాపును తనిఖీ చేసి అధిక ధరలకు యూరియా విక్రయించినట్లు నిర్ధారించిన అనంతరం స్వర్ణ ఫెర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్ షాపు లైసెన్సును సస్పెండ్ చేయడం జరిగినది ఫర్టిలైజర్ డీలర్స్ ఎవరైనా రైతుల నుంచి అధిక ధరలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు జిల్లాలో రైతులకు సరిపడా యూరియాను అందజేయటానికి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాటు చేసింది కావున సూర్యాపేట జిల్లాలో 18, 845 మెట్రిక్ టన్నుల యూరియా ఈరోజు వరకు నిల్వ ఉంది మరియు వాగన్ల ద్వారా రోడ్ మూమెంట్స్ ద్వారా యూరియా నిరంతరం సరఫరా అవుతుంది కాబట్టి రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని రైతులకు సరిపడా యూరియా అందించడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులు విడుదలవారీగా యూరియా బుక్ చేసుకుని తీసుకెళ్లాలని తెలియజేశారు.





# నూతన వధువులను ఆశీర్వదించిన బాలం నర్సింహ

**మర్రిగూడ నీలగిరి వార్త జూన్ 20:**

మండలంలోని కేబీపల్లి గ్రామానికి చెందిన మాతంగి నరసింహ కుమార్తె పావని- రామ్ కుమార్ యాచారంలో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధులను ఆశీర్వదించిన ఎఫ్ ఎస్ సిఎస్ చైర్మన్ బాలం నర్సింహ సీఈఓ బండి మధుకర్ రొమ్ముల కిరణ్ కుమార్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గాంధీజీ విద్యాసంస్థలు

## దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి..

## చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 20:**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం చండూరు పట్టణంలోని గాంధీజీ విద్యాసంస్థల్లో విద్యార్థులతో ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా యోగా ఆసనాలు, ప్రాణాయామాలు చేసి యోగా యొక్క విశిష్టతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్, చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు శారీరకంగా దృఢంగా, మానసికంగా ప్రశాంతంగా ఉండాలంటే యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగా మాస్టర్ బోడ సాయిరాం ఆధ్వర్యంలో ముందుగా శరీరాన్ని సిద్ధం చేసే వార్మ్-అప్ వ్యాయామాలు నిర్వహించారు. అనంతరం తాడాసనం, వృక్షాసనం, త్రికోణాసనం, భుజంగాసనం, వజ్రాసనం, పద్మాసనం వంటి వివిధ యోగా ఆసనాలను అభ్యసించారు. అలాగే ప్రాణాయామం, అనులోమ-విలోమం, భ్రమరి వంటి శ్వాస వ్యాయామాలను చేసి యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలికి యోగా ఎంతగానో దోహదపడుతుందనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ జానీ , ప్రైమరీ ప్రిన్సిపల్ పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# "వన మహోత్సవం" కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన "వన మహోత్సవం" కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, చెట్లు మానవ జీవితానికి ఎంతో అవసరమని, అవి ప్రాణవాయువును అందించడమే కాకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మరియు ప్రకృతి వైపరీత్యాలను తగ్గించేందుకు విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హరిత తెలంగాణ లక్ష్యంతో చేపడుతున్న పచ్చదనం పెంపు కార్యక్రమాలకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. గ్రామాలు, పట్టణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చని తెలంగాణ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని, ప్రకృతిని కాపాడడం ద్వారా భావితరాలకు మంచి భవిష్యత్తును అందించగలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు మరియు సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి మొక్కలు నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ రక్షణ సేన పార్టీ మాత్రమే తెలంగాణ రాష్ట్ర సమాజాన్ని,సమానత్వాన్ని సామాజిక న్యాయాన్ని చేసే పార్టీ కేవలం తెలంగాణ రక్షణ సేన మాత్రమేనని టిఆర్ఎస్ తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు లకావత్ రూప్ సింగ్ అన్నారు. ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రధానంగా బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు,జాతీయ పార్టీలు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కినాయని తెలిపారు. కల్వకుంట్ల కవిత తెలంగాణ రక్షణ సేన పార్టీతో పాంచాజన్యం సూత్రాలతో సామాజిక న్యాయమే ధ్యేయంగా విద్యా,వైద్యం ఆరోగ్యం తో పాటు రైతన్నల బాగు కోసం ఆమె పోరాటం కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని సాధించడం ఆమెతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తూ అమరులైన తెలంగాణ వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి నేనావత్ శివనాయక్ మాట్లాడుతూ గిరిజన బంజారా సేన పక్షాన నియోజకవర్గంలోని ప్రతి మండల గ్రామాలలో పార్టీ జెండా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. మండలంలోని కట్ట కొమ్ముతాండాలో సైతం పార్టీ జెండాను ఆవిష్కరించారు. టిఆర్ఎస్ పార్టీ చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మన. అశోక్ యాదవ్,విక్రాంత్ రెడ్డి,దేవేందర్ రెడ్డి ,లకుమారపు మల్లయ్య, నాయకులు అరుణ్ యాదవ్, ఉమామహేశ్వరి,బాలునాయక్, కళ్యాణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.





# భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కమిటీ జాయింట్ కన్వీనర్ల

**దేవరకొండ నీలగిరి వార్త**

భారతీయ జనతా పార్టీ (బిజెపి) తెలంగాణ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కమిటీ జాయింట్ కన్వీనర్లు, జిల్లా కన్వీనర్లు, కో-కన్వీనర్లు మరియు జిల్లా జాయింట్ కన్వీనర్ల నియామకాలకు రాష్ట్ర పార్టీ నాయకత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. తెలంగాణ రాష్ట్ర ధార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ నల్గొండ జిల్లా సూర్యపేట జిల్లా ఇన్చార్జిగా వనం సుజాతను నియామకం చేసినట్లు రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు ఒక ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. గౌరవంగా నాకు తెలంగాణ రాష్ట్ర ఎండోమెంట్ సెల్ (ధార్మిక) జాయింట్ కన్వీనర్ గా ఈ బాధ్యతలను అప్పగించి, పార్టీకి మరియు దేశానికి సేవ చేసే గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు బీజేపీ రాష్ట్ర అగ్ర నాయకత్వానికి, అలాగే ఎండోమెంట్ సెల్ రాష్ట్ర నాయకత్వానికి, ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్య ప్రకాష్ కి , కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్ కి,
నూతన కమిటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేస్తూ స్పష్టం చేసిన ముఖ్యమైన అంశాలు:

**దేవాలయాల పరిరక్షణ:**

తెలంగాణలోని పురాతన దేవాలయాల సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడటంతో పాటు, ఆలయ భూములు మరియు ఆస్తుల పరిరక్షణకు ఎండోమెంట్ సెల్ పూర్తిగా కట్టుబడి ఉంటుంది.

**నిరంతర కార్యక్రమాలు:**

ఎండోమెంట్ సెల్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్విఘ్నంగా నిర్వహిస్తాం.
అహర్నిశల శ్రమ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, భవిష్యత్తులో జరగబోయే రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో తెలంగాణలో కమలం గుర్తును విజయతీరాలకు చేర్చడానికి, పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కష్టపడతాం.

**2028/29 లక్ష్యం:**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామచంద్రరావు నరపరాజు గారి సమర్థవంతమైన నాయకత్వంలో, రాబోయే 2028/29 ఎన్నికలలో తెలంగాణ గడ్డపై కాషాయ జెండాను రెపరెపలాడించి తీరుతామని ఈ



సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నాం.

# టిఐసిసిఐ తెలంగాణ చాప్టర్ రాష్ట్ర కార్యదర్శి (యూత్ ఎంటర్‌ప్రెన్యూర్ సెల్)గా అశోక్ నాయక్ నియామకం

**దేవరకొండ నీలగిరి వార్త**



యాపాలపాయ తండా, చందంపేట మండల కు చెందిన మూడవత్ అశోక్ నాయక్ ని ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ( టిఐసిసిఐ) తెలంగాణ చాప్టర్ లో రాష్ట్ర కార్యదర్శి -- యూత్ ఎంటర్‌ప్రెన్యూర్ సెల్ గా నియమించారు. ఈ సందర్భంగా టిఐసిసిఐ తెలంగాణ అధ్యక్షులు ధారావత్ శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేసి అశోక్ నాయక్ ని ఘనంగా సన్మానించారు. టీఐసీసీఐ గిరిజన యువతలో వ్యాపార, పారిశ్రామిక మరియు స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న సంస్థ అని తెలియజేశారు.
నియామక అనంతరం అశోక్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, యువతకు వ్యాపార అవకాశాలు, శిక్షణ, మార్గదర్శకత్వం మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో టీఐసీసీఐ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక కారకర్తలు మరియు యువ నాయకులు పాల్గొని అశోక్ నాయక్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





## అధికార యంత్రాంగంతో ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని సభావట్ తండా ధర్మతండా గ్రామాల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికార యంత్రాంగంతో కలిసి "మార్నింగ్ వాక్ విత్ పీపుల్" కార్యక్రమాన్ని శనివారం పి స్నేహ కదా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని సంబంధిత అధికారులతో అక్కడికక్కడే సమీక్ష నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన "మంచినీటి బోరును ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు." గ్రామ ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇదే గ్రామపంచాయతీ ధర్మ తండాలో ఎల్ఈడి లైట్లు ప్రారంభి, అధికారులు ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చెట్లను నాటడం జరిగింది. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.
ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తదుపరి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మండల పార్టీ నాయకులు, సపావట్ తాండ సర్పంచ్ మంజుల శ్రీను, మూడవ దేవలాల్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# కూలీలకు 100 పని దినాలు కల్పించాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

ఉపాధి కూలీలు 100 పని దినాలు పూర్తి చేసుకునే విధంగా పనులు కల్పించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. నడిగూడెం మండల కేంద్రంలోని చౌదరి చెరువు నందు చేపట్టిన చెరువు పూడిక తీత పనులను ఉపాధి హామీ సోషల్ ఆడిట్ డిఆర్పి డి నరేష్ తో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్పి నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధన మేరకు కూలీలు పనిచేయాలని కోరారు. పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, టిపి అంజిరెడ్డి,వార్డు సభ్యులు దున్నా లింగయ్య ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



# వివిధ ప్రజా సమస్యలను పరిష్కరించాలని నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించిన భాజపా నాయకులు







**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

నిజాంపేట మరియు బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్గా మహమ్మద్ సబీర్ అలీ ని కలిసి వివిధ సమస్యల పైన చర్చించి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ డంప్ యార్డ్ సమస్య వలన సంబంధిత కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఇంప్లిమెంట్ చేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపవచ్చని ఈ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టం నిజాంపేట సర్కిల్లో ఇంప్లిమెంట్ చేయాలని అలాగే బండారి లేఔట్ కాలనీ ఇంటర్నల్ రోడ్స్ అన్నీ కూడా పాడైపోయి ఉన్నాయని వాటిని వెంటనే మరమతు చేయించాలని కాలనీకి అనుకొని ఉన్న తురకచెరువు సుందరీకరణ పనులు నత్తనడకన సాగుతున్నాయని రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే పాపయ్య కుంట సంబంధించి అభివృద్ధి పనులను కూడా వెంటనే చేపట్టాలని, అలాగే డ్రైనేజీ తూములకు సంబంధించి వరద నీరు పోయే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కమిషనర్ కి తెలియజేశారు అలాగే నిజం పేట సర్కిల్ కు సంబంధించి వివిధ కాలనీలలో ఉన్న కమ్యూనిటీ హాల్స్ క్రీడా ప్రాంగణాలకు సంబంధించి ఓపెన్ టెండర్ విధానం ద్వారా అలాట్మెంట్ చేయాలని ఇప్పటికే టెండర్ పూర్తయిన వాటిని గుర్తించి తిరిగి టెండర్ కి పిలవాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడం మే కాకుండా అనాధ కలిగిన చట్టబద్ధతలేని వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని నిజాంపేట సర్కిల్లో డబుల్ ఓట్లు ఉన్న వాళ్ళ సంఖ్య ఎక్కువగా ఉందని నిజాంపేట సర్కిల్లోని దాదాపు 109 పోలింగ్ బూతులు ఉన్నాయని పోలింగ్ బూతులకు సంబంధించి ఏ విధంగా అయితే ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు హద్దులను ఏర్పాటు చేయడం జరిగిందో అదేవిధంగా ఆ పోలింగ్ బూత్ పరిధిలో నివసిస్తున్న సంబంధిత ఓటర్లు కూడా అదే పోలింగ్ బూత్ పరిధిలోకి వచ్చే విధంగా ఇంటిగ్రేట్ చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కమిషనర్ గారికి తెలియజేశారు కమిషనర్ గారు స్పందిస్తూ డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని సమస్యలన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సచిన్, సెక్రటరీ సతీష్ కృష్ణ, పాండు, కౌశిక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# షిర్డీ హిల్స్ లో ప్రజా సమస్యలపై శేఖర్ యాదవ్ పాదయాత్ర

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

షిర్డీ హిల్స్ లో ప్రజా సమస్యలపై శేఖర్ యాదవ్ పాదయాత్ర నిర్వహించడం జరిగింది.ప్రజలు పలు సమస్యలు వారి దృష్టికి తీసుకొచ్చారు అందులో ముఖ్యమైనది పోచమ్మ గుడి వద్ద ఒక బోర్ బావి ఏర్పాటు చేయాలని రోడ్ నెంబర్ 18 లో త్రీఫేస్ కరెంటు లైన్ ఏర్పాటు చేయాలని అంబేద్కర్ ఆపోజిట్లో రోడ్డు వేయించాలి వారు కోరగా, శేఖర్ యాదవ్ స్పందిస్తూ రోడ్డు మరియు బోర్ బావి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి త్రి ఫేస్ లైన్ ఏర్పాటు చేయాలని వారికి సూచించారు. వారు సానుకూలంగా స్పందించి 15 రోజుల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా స్పోక్ పర్సన్ సురేష్ సీనియర్ నాయకులు సిద్ధిరామిరెడ్డి, సురేందర్, ప్రభాకర్, నరేందర్,, శ్రీకాంత్ యాదవ్ నగేష్ దాసు పండరి బస్తీ వాసులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం .

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూ బ్లూమ్ హై స్కూల్, సఫారీ నగర్, కొత్తగూడలో యోగా అవగాహన మరియు సాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ప్రముఖ యోగా గురువు వి.రామారావు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు కాలనీవాసులతో కలిసి యోగాసనాలు, ప్రాణాయామం , ధ్యాన సాధనలను నిర్వహించారు. ముఖ్యంగా విద్యార్థులలో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే యోగాసనాలను ప్రదర్శించి అభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ, యోగా అనేది కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే సమగ్ర జీవన విధానమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పెంపొందించేందుకు ఐక్యరాజ్యసమితి 2015 సంవత్సరం నుండి ప్రతి ఏడాది జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సంవత్సరం యోగా దినోత్సవం యొక్క ప్రధాన అంశం ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అని వివరించారు.

యోగా సాధన ద్వారా శారీరక, మానసిక, భావోద్వేగ , సామాజిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. యోగాలో ప్రధానంగా యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం అనే మూడు ముఖ్యమైన అంశాలు ఉంటాయని వివరించారు. క్రమబద్ధమైన యోగా సాధన వల్ల కండరాలు బలపడటం, రక్తప్రసరణ మెరుగుపడటం, శరీర సౌష్టవం పెరగటం, అలసట తగ్గటం, శక్తి స్థాయిలు పెరగటం, జీవక్రియ మెరుగుపడటం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. అదేవిధంగా ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి వంటి మానసిక సమస్యలను అధిగమించడంలో కూడా యోగా సమర్థవంతంగా సహాయపడుతుందని చెప్పారు.శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి యోగా సాధనతో పాటు సమతుల ఆహారం, తగినంత నీటి సేవనం, శారీరక చలనం, సరైన విశ్రాంతి, సానుకూల ఆలోచనలు అవసరమని సూచించారు. ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండటం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.యోగశాస్త్రాన్ని ప్రపంచానికి అందించిన మహర్షి పతంజలి సేవలను స్మరించుకుంటూ, యోగా ద్వారా వ్యక్తి శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక వికాసాన్ని సాధించగలడని పేర్కొన్నారు.వ్యాధి లేని శరీరం -- వేదన లేని మనసు" అనే లక్ష్యాన్ని సాధించడానికి యోగా ఒక అద్భుతమైన మార్గమని వివరించారు.అలాగే నేటి వేగవంతమైన, ఒత్తిడితో కూడిన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ కుల, మత, ప్రాంత, లింగ భేదాలకు అతీతంగా యోగా సాధనను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో న్యూ బ్లూమ్ హై స్కూల్ కరస్పాండెంట్ కిరణ్, యోగా ట్రైనర్ లక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గంగల గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# వెయ్యి కోట్ల ప్రభుత్వ భూములను పరిరక్షణ లో అంతా నిర్లక్ష్యం ఎందుకు..









## హైకోర్టులో అప్పీల్ పిటిషన్లు దాఖలు చేయడం లో అధికారుల నిర్లక్ష్యం..

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం తో వెయ్యి కోట్ల భూమి హంపట్....

## హైకోర్టులో అప్పీల్ పిటిషన్లు దాఖలు చేయాలని ఆకుల సతీష్ టీమ్ డిమాండ్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

బాచుపల్లి మండల పరిధిలోని విలువైన ప్రభుత్వ భూములను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టి, హైకోర్టులో అప్పీల్ పిటిషన్లు దాఖలు చేయాలని డిమాండ్ చేస్తూ బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, నిజాంపేట్ గ్రామంలోని సర్వే నెం. 325లో ఉన్న సుమారు 14 ఎకరాల 600 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి (ఎల్ ఆర్ నెం.బి /361/2019)కు సంబంధించి గౌరవ హైకోర్టులో డబ్ల్యూ పి నెం . 10920, 11110 �డ 11897 శీట 2020 కేసులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు వెలువడిందని తెలిపారు. అదేవిధంగా, నిజాంపేట్ గ్రామంలోని సర్వే నెం. 233/23 నుండి 233/26 వరకు ఉన్న సుమారు 12 ఎకరాల 500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి (చీశీ.నా/1741/2008)కు సంబంధించి డబ్ల్యూ పి నెం 3586 శీట 2014 మరియు వర్క. 191822 శీట 2014 కేసుల్లో ప్రభుత్వ తరపున సమర్థవంతమైన వాదనలు వినిపించకపోవడం వల్ల ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయని అని,ఈ కేసులలో హైకోర్టు తీర్పులు వెలువడి ఐదు నెలలు గడిచినప్పటికీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు అప్పీల్ పిటిషన్లు దాఖలు చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్య చూస్తే ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని అర్థమవుతుందనన్నారు. దాదాపు రూ. 1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, పై రెండు సర్వే నెంబర్లలో అధికార పార్టీ నేతలు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించడం బాధాకరమని, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం సహించరాదని అన్నారు.అలాగే బాచుపల్లి గ్రామంలోని సర్వే నెం. 454లో ప్రభుత్వ భూమి మరియు చెరువు కట్ట బఫర్ ప్రాంతం బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆకృతి కన్స్ట్రక్షన్ ఆక్రమించుకొని, ప్రభుత్వ భూమిలో అక్రమంగా రహదారి ఏర్పాటు చేసి వినియోగిస్తున్న వారిపై వెంటనే చట్టపరమైన మరియు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగంలోకి తేవాలని కోరారు.1000కోట్ల విలువైన ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు హైడ్రాను కోరారు. హైకోర్టులో తక్షణమే అప్పీల్ పిటిషన్లు దాఖలు చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని, గతంలో ప్రభుత్వ ఆస్తులు కాపాడడానికి జేఏసీగా ప్రస్తుత అధికార ప్రతిపక్ష పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నేతలు రక్షించిన ప్రభుత్వ భూములే నేడు కబ్జాకు అవుతున్న సందర్భంగా పట్టించుకోనీ కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉందని వారు స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, చందు, రంగనాయకులు, ఎల్ల స్వామి, అనుమయ్య, నరోతం రెడ్డి, కవిత రెడ్డి, సాయి నగర్ కృష్ణ, పీబీ శ్రీనివాస్, అంకం సతీష్, నవీన్

# 5వ వార్డు నాంపల్లి లో ప్రతి ఇంటికి చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రజలకు చెత్త బుట్టలను అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి 5వ వార్డులో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛమైన మరియు పరిశుభ్రమైన వార్డు నిర్మాణ లక్ష్యంతో ప్రతి ఇంటికి చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 5వ వార్డు వార్డు కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రజలకు చెత్త బుట్టలను అందజేశారు.ఇంటి వద్దే చెత్తను సక్రమంగా సేకరించి, తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ చేపట్టబడింది. కార్యక్రమంలో కౌన్సిలర్ గారు ప్రజలకు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా, మున్సిపాలిటీ అందించిన చెత్త బుట్టలను వినియోగించి పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు.అలాగే, ప్రతి కుటుంబం స్వచ్ఛతను తమ బాధ్యతగా భావించి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, పరిశుభ్రమైన వార్డు నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చెత్త బుట్టలను పంపిణీ చేస్తూ, వాటి వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలు కూడా మున్సిపాలిటీ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, పరిశుభ్రత పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు."పరిశుభ్రమైన 5వ వార్డు - ఆరోగ్యకరమైన సమాజం" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ తెలిపారు.





# నేటి విద్యార్థులే రేపటి పౌరులు కష్టపడి చదివితే మంచి ఉద్యోగాలు సాధిస్తారు

## ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్ ఆధ్వర్యంలో

## ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం ఎం పి పి యస్ ఎల్లకొండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలను గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రధానోపాధ్యాయుడు కే . బాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ ముఖ్య అతిథిగా మరియు గ్రామ ఉప సర్పంచ్ చంద్రయ్య. ఏ ఏ పి సి చైర్మన్. ఈశ్వరమ్మ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పిల్లలకు మంచి చదువును అందించడంతోపాటు వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలన్న లక్ష్యంతో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలతో పాటు రెండు జతల బట్టలను కూడా ప్రభుత్వం అందజేయడం జరుగుతుందని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్య తోపాటు క్రమశిక్షణ వంటివి పొందే అవకాశం ఉందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న నానుడి నిదానం నినాదాన్ని నిజం చేసే విధంగా ప్రతి తల్లిదండ్రి కృషి చేయాలని గుర్తు చేశారు. పాఠశాలలో ఓ మంచి క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయ బృందం ఉండడం కూడా అదృష్టం అన్నారు. విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల కోసం తన వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.







# కొండాపూర్ డివిజన్ రాఘవేంద్ర కాలనీ, రాజరాజేశ్వరీ కాలనీలో అక్రమ నిర్మాణాలు..

## చోద్యం చూస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం పిర్యాదులు బుట్ట దాఖలేనా?

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ రాఘవేంద్ర కాలనీ, రాజరాజేశ్వరీ కాలనీల లోజోరుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై పిర్యాదులు అందితే వెంటనే చర్యలు ఉంటాయని, బిల్డరులు పరిమితులు దాటకుండా పారదర్శకంగా నిర్మాణాలు చేపట్టాలని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ఆదేశాలు బేఖాతరు చేస్తూ బిల్డింగుల నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్న పట్టించుకోని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సిబ్బంది. ఫిర్యాదులు చేస్తే తక్షణమే చర్యలు తీసుకోవాలని జి హెచ్ ఎం సి ఉన్నత అధికారుల మాటలు నీటి మూటలేనా అని స్థానిక ప్రజలు వాపోతున్నారు. హైటెక్ సిటీ కి అత్యంత సమీపంలో ఉన్న శ్రీ రాఘవేంద్ర కాలనీలో కాలనీ సి బ్లాక్ లో ప్లాట్ నెంబర్ 347, 450, రాజ రాజేశ్వరీ కాలనీ మెయిన్ రోడ్ లో ప్లాట్ నెంబర్ 99 రత్న దీప్ సూపర్ మార్కెట్ ఎదురుగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలపై పిర్యాదు లు చేసిన బుట్ట దాఖలు చేయడం గమనార్హం తక్షణమే చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాల జోరు తో బోర్ లో నీరు అడుగంటి ట్యాంకర్ ల పై ఆధారపడాల్సిన పరిస్థితి ఉత్పన్నమయ్యింది అని అలాగే పార్కింగ్ సౌకర్యం లేకుండా భవనాలు నిర్మిస్తున్న పట్టించుకొక పోవడం తో రోడ్ల మీద పార్కింగ్ లు, ట్రాపిక్ సమస్యలు, పరిమితికి మించి నివాసం ఉంటున్న ప్రజల దైనందిన కార్యక్రమాలు అధికం అవడం తో డ్రైనేజీ పొంగి పొర్లి రోడ్ల పై పారి దుర్గంధం వెదజలుతున్నాయి అని కాబట్టి ప్రజల ప్రయోజనం కోసం పరిమితి కి మించి అదనపు అంతస్తుల నిర్మాణం చేసే వారి నిర్మాణాల పై జి హెచ్ ఎం సి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు.





# ,నవాబుపేట్ మండల గ్రామ ప్రజలకు అందుబాటులో అన్ని హంగులాలతో సంస్కృతి స్కూల్






సకల సౌకర్యాల తో సంస్కృతి

విద్యా రంగంలో సంస్కృతి స్కూల్ సేవలు ప్రశంసనీయం!

నాణ్యమైన విద్య అందిస్తున్న సంస్కృతి స్కూల్

ఆధునిక సౌకర్యాలతో విద్యార్థులకు మెరుగైన వాతావరణం

అన్ని నిబంధనలను పాటిస్తున్నామని యాజమాన్యం స్పష్టం

లిలివిద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత

తల్లిదండ్రుల నుంచి సానుకూల స్పందన

సంస్కృతి స్కూల్



## కరస్పాండెంట్ కరణం రఘు

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం**

నాణ్యమైన విద్యతో విద్యార్థులకు ఉత్తమ అవకాశాలు అందించేందుకు సిద్ధం కరస్పాండెంట్ కరణం రఘు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.

వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సంస్కృతి స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి గుర్తింపు పొందుతోందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఆధునిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన కేరళ మణిపూర్ లాంటి వివిధ రాష్ట్రాల నుంచి బి ఏ బి కామ్ బీఎస్సీ లాంటి ఉన్నతమైన విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు, చేత విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది.పాఠశాల నిర్వహణకు సంబంధించి అన్ని నిబంధనలను పాటిస్తున్నామని, సంబంధిత శాఖల మార్గదర్శకాల ప్రకారం అవసరమైన ప్రక్రియలు కొనసాగుతున్నాయని స్కూల్ ప్రతినిధులు వెల్లడించారు. పాఠశాలపై వస్తున్న కొన్ని ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని, అవసరమైతే సంబంధిత అధికారులకు పూర్తి వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.విద్యార్థుల భద్రత, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని యాజమాన్యం తెలిపింది. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల నిర్వహణపై సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థిల తల్లిదండ్రులు మాట్లాడుతూ నవాబుపేట్ మండలంలో అందరికి అందుబాటులో అన్ని అంగుళాలతో ఎంత మంచి స్కూల్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని ఇలాగే మండలంలో వివిధ స్కూళ్లలో చదువుతున్న పిల్లలకు దీటుగా సంస్కృతి స్కూలు ఏర్పాటు చేసి విద్యను అందించేందుకు మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను తీసుకురావడం ఎంతో గర్వకారణం అని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంస్కృతి స్కూల్ ప్రిన్సిపాల్. ప్రసన్న కుమార్, డైరెక్టర్లు జయ కాంత్ రెడ్డి, సీతారాం ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు. సత్యజిత్, యమ్. కామ్ .రాజేశ్వరి బీకాం, జెరుష బిఎస్సి, బిఎడ్, రచన బీఎస్సీ బిఎడ్ హామీ కృష్ణ బి ఏ బి ఎస్ సి, విశ్వ మని దాస్ బీఎస్సీ కంప్లీటెడ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడి చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మైపాల్ డిమాండ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

దళితుల భూములు 3-31ఎకరాలు కబ్జాచేసి చంపేందుకు ప్రయత్నిస్తున్న పూడూరు మండల పిఏసిఎస్ ఛైర్మెన్ సతీష్ రెడ్డి,, సర్పన్ పల్లి ప్రభాకర్ రెడ్డి మాణిక్ రెడ్డి వారీ అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ వికారాబాద్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన ధర్నా నుండి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్ దళితులను భూములకు రాకుండా అడ్డుకుంటూ చంపేందుకు ప్రయత్నిస్తున్న నిందితులను అరెస్టు చేయాలని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన ధర్నా చేయడం జరిగింది.వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని సర్పను పల్లి గ్రామంలో సర్వే నంబర్ 34లో 2-03, సర్వే నెంబర్ 35లో 1-18 దళితుల పట్టా భూములకు అరకొర డబ్బులు ఇచ్చి అధికరాపార్టీకి చెందిన పూడూరు మండల కోపరేటివ్ చైర్మన్ సతీష్ రెడ్డి, సర్పన్ పల్లి గ్రామ పెత్తందారులు ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి వారి అనుచరులు దాడులకు ప్రయత్నించారు. రాత్రులకు రాత్రి భూమిని చదును చేస్తున్నారు. రోడ్లు వేస్తున్నారు.వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సతీష్ రెడ్డి అధికార పార్టీ నాయకుడు ఇక్కడ గ్రామంలో 4-22 ఎకరాలు భూమి ఇతరులవద్ద కొని, పక్కనే ఉన్న దళితుల భూమిపై కన్ను పడింది. మూడు ఎకరాల 3-31 భూమికి అరకొర డబ్బులు ఇచ్చి, అన్యాయం చేస్తూ ఈ భూములకు దళితులు రావద్దు, ఈ భూములకు వస్తే మీ అందరిని చంపేస్తాం మీ అంతు చూస్తామంటూ నిరంతరం ఇక్కడే మాటు వేస్తూ రోజు తాగి తందనాలు వేస్తూ రైతులను దళితులను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఈ వ్యక్తులపై మరి ఇక్కడ దళితుల భూములు పంటలు పండకుండా జేసీబీ లతో భూములలో రోడ్లు వేస్తున్నరూ. రెండు జెసిబిలు నాలుగు టిప్పర్ లారీలు పై ఈ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని,ప్రభుత్వం దళిత రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాము. గతంలో అనేకసార్లు ఇట్టి భూమి విషయంలో కులంపేరుతో దూషించి, దళితులపై దాడి చేసేందుకు మహిళలపై దాడి చేసేందుకు ప్రయత్నించిన పైన పేర్కొన్న వ్యక్తులపై వికారాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నేటికీ కేసులు బుక్ చేయకుండా కాలయాపన చేస్తున్న వికారాబాద్ పోలీసులు. అధికార పార్టీని అడ్డం పెట్టుకొని దళితుల భూములు కబ్జాలు చేస్తూ దౌర్జన్యం చేస్తున్న వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, లేనిచో ఎస్పీ, కలక్టర్ కార్యాలయం ముందు ఆందోళన పోరాటాలు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ నాయకులు భూ బాధితులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సతీష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మధులపల్లి సుదర్శన్, అక్బర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పరి నర్సింలు, డైఫీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ,కృష్ణ గౌడ్

భూబాధితులు చింతల యాదయ్య. సత్యమ్మ లక్ష్మమ్మ ఆనంద్ లక్ష్మి విజయ్ కుమార్ మణిందర్ నాగలక్ష్మి స్వప్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# రైతులకు భరోసా కాదు.... రైతులతో పాటు రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం ఈ రేవంత్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**



ఈరోజు చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి పాలనను గాలికి వదిలేసి పేర్ల మార్పుతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి ఈ రేవంత్ ప్రభుత్వం పాలనా తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపేరుకే ప్రజా పాలన కానీ, కానీ రాష్ట్రంలో ప్రజలను హింసించే పాలనతో రాక్షస పాలన కొనసాగిస్తూ ఉన్నారని అన్నారు.రాష్ట్రంలోని రైతులను కెసిఆర్ కడుపులో పెట్టుకొని చూసుకుంటూ సమయానికి విత్తనాలను, యూరియాను అందించి పండించిన పంటను కొని రాష్ట్ర రైతాంగానికి బంగారు బాటలు వేసింది పెద్దలు కేసీఆర్ అని అన్నారు.కానీ నేడు రైతులకు సకాలంలో యూరియాను అందించలేక, పండించిన పంటను కొనకుండా రాష్ట్ర రైతాంగాన్ని హింసిస్తా ఉంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మూడేళ్లుగా మోసం చేస్థా ఉంది.ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రజలు తన మాటను నమ్మరని తెలిసి ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీ ని రాష్ట్రానికి తీసుకొచ్చి రైతులకు డిక్లరేషన్ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రైతుబంధు పేరును రైతు భరోసాగా పేరు మార్చి రైతాంగాన్ని మోసం చేసిందని అని అన్నారు.రెండు లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ పేరుతో రుణమాఫీ చేశామంటూ, తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందని, మా నియోజకవర్గం కుత్బుల్లాపూర్ లోని దాదాపు 600 మంది రైతులు ఉంటే 13 మందికి రుణమాఫీ ని చేసి చేతులు దులుపుకుంది ఈ ప్రభుత్వం అని అన్నారు.రైతు రుణమాఫీ పై ఊదరగొట్టిన ప్రభుత్వాన్ని అసెంబ్లీ వేదికగా రుణమాఫీ పై ప్రశ్నించగా ప్రభుత్వం తోక ముడుచుకొని పారిపోయింది. సీఎం సొంత ఊరైన కొండారెడ్డిపల్లి లోనే 100% రుణమాఫీ చేయలేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వం ఈ ప్రభుత్వం అని దేశానికి అన్నం పెట్టే రైతన్న అకాల మరణం చెందితే వారి కుటుంబానికి తాను అండగా ఉన్నాను అంటూ బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ రైతు బీమాను ఏర్పాటు చేసి ఎంతోమంది రైతులకు రైతు బీమాను అందించారు. కానీ గత రెండున్నర సంవత్సరాలుగా ఎంతోమంది రైతులు అకాల మరణం చెందితే రైతు బీమాను ఎగ్గొట్టి రైతులను మోసం చేసిన ప్రభుత్వం ఈ రేవంత్ ప్రభుత్వం అని అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా వారి ప్రాణాలను తీస్తుందని, రైతులకు యూరియాతో పాటు రైతు బంధును అందిస్తూ వ్యవసాయాన్ని పండుగగా మార్చి దేశంలోనే అత్యధిక ధాన్యం దిగుబడి చేసే రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ దయితే, పండించిన పంటను కేంద్రం అనుమతి ఉంటే గాని కొనలేని నిస్సహాయ స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. రైతు బీమా పథకాన్ని ప్రతి ఒక్కరికి అందేలా చేయాలి.లేదంటే రైతుల తరుపున బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అని అన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో భోజన నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడిని స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పడి వెంకటేశ్వరరావు . ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని వసతులు, నిర్వహిస్తున్న తీరుతెన్నుల గురించి ఆరా తీశారు. సెంటర్లో పిల్లలతో కొంత సమయం గడిపిన ఎమ్మెల్యే, వారికి అందుతున్న పౌష్టికాహారంపై ఆసక్తికరంగా వాకబు చేశారు. "గుడ్డు పెడుతున్నారా అన్నం బాగుంటుందా" అని ఆయన అడిగిన ప్రశ్నలకు చిన్నారులు తమదైన శైలిలో ముద్దుముద్దుగా సమాధానాలు చెప్పడంతో అక్కడ నవ్వులు విరిశాయి. అనంతరం పిల్లలతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా భోజనాన్ని రుచి చూసి, నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అలాగే, పిల్లల తల్లులతో కూడా మాట్లాడి కేంద్రంపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో కె నాగలక్ష్మి, సూపర్ వైజర్లు పద్మిని, భానుమతి, స్థానిక నాయకురాలు వూభా సావిత్రిలతో పాటు ఏఎంసీ నాదెళ్ల శ్రీరామ్, జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు, నామన పరమేస్, ఉడతా వీరేంద్ర, ఇందుగుల రామకృష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ తాళ్లపూడి'గా తీర్చిదిద్దడమే లక్ష్యంఎమ్మెల్యే ముప్పిడి పిలుపు

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

తాళ్లపూడి: 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా తాళ్లపూడి మండలం తాళ్లపూడిని పూర్తిస్థాయిలో పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి స్పష్టం చేశారు. తాళ్లపూడిలో శనివారంనిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని, స్వయంగా మెయిన్ రోడ్డుపై పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, అధికారులు మరియు ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామం పరిశుభ్రంగా మారుతుందని, ఈ లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ముఖ్యంగా మెయిన్ రోడ్డులో అధికంగా వ్యాపార సంస్థలు ఉన్నందున, వ్యాపారులు తమ చెత్తను రోడ్లపై వేయకుండా తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది క్రమం తప్పకుండా వచ్చి చెత్తను తరలిస్తారని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం తగదని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ టి.వి. రామారావు, టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి నామన పరమేష్, మండల టీడీపీ అధ్యక్షుడు సిద్దా దుర్గా ప్రసాద్, మండల బీజేపీ అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ, కొటారు వెంకట్రావు, అన్నమరెడ్డి రమణ, కోడి శంకరం, కూచిపూడి గణపతి, ఉడతా వీరేంద్ర, నామా నరేంద్ర, తీగిరిపల్లి కనకరత్నం, ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, తహసిల్దార్ లక్ష్మీ లావణ్య, డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న, కార్యదర్శి సుభద్ర, వివిధ గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.



# 40వ ఒలింపిక్ డే రన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 40వ ఒలింపిక్ డే రన్‌ను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి ఒలింపిక్ డే రన్‌ను ప్రారంభించారు.జడ్‌పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల, కామారెడ్డి వద్ద ప్రారంభమైన రన్ కాకతీయ నగర్‌లోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల వరకు కొనసాగింది. ఈ రన్‌లో విద్యార్థులు, క్రీడాకారులు, యువత, క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఒలింపిక్ స్ఫూర్తి, క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఐక్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్ ఎన్.వి. గిరి, సంబంధిత జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ డా. కె.పి. అనిల్ కుమార్, చైర్మన్ డా. ఎం. జైపాల్ రెడ్డి, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



# కారుమూరి సునీల్ అరెస్టు అక్రమం వైసీపీ యువజన నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు వైఎస్సార్‌సీపీ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తనయుడు కారుమూరి సునీల్ అరెస్టును యువజన విభాగం జిల్లా కార్యదర్శి కంటమణి రమేష్ ఖండించారు కొవ్వూరు ప్రెస్ క్లబ్‌లో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యువజన విభాగ జిల్లా కార్యదర్శి కంఠమణి రమేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 'రెడ్ బుక్' పాలన పేరిట వైసీపీ నాయకులను అక్రమ అరెస్టులతో వేధిస్తోందని ఆరోపించారు. ఇటువంటి తాటాకు బెదిరింపులకు వైసీపీ కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని, ఏ పరిస్థితుల్లోనైనా తాము జగన్ వెంటే ఉండి పార్టీ జెండాను మోస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌పై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి చౌటుపల్లి వీరన్న మాట్లాడుతూ, ప్రభుత్వంపై గొంతు ఎత్తుతున్న వారిపై అక్రమ మద్యం కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. వాస్తవానికి కూటమి పాలనలోనే మద్యం మాఫియా రాజ్యమేలుతోందని విమర్శించారు. లిక్కర్ టెండర్లలో 9% లాభం ఉండగా, కూటమి వర్గానికి అనుకూలంగా 14%కి పెంచుకుని అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా బెల్ట్ షాపులు పెంచి, 24 గంటల పాటు మద్యం విక్రయిస్తూ బాటిల్‌కు అదనంగా 20 రూపాయలు వసూలు చేస్తున్నారని .



రాబోయే జగన్ పాలనలో ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని .కారుమూరి సునీల్‌పై పెట్టిన అక్రమ కేసులు తొలగి, ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో , బిల్డర్ చిన్న (రాజమండ్రి విభాగ యువజన అధ్యక్షులు), దుగ్గి రెడ్డి (అనపర్తి నియోజకవర్గం అధ్యక్షులు), రక్తం వంశీ (తూర్పుగోదావరి జిల్లా యువజన కార్యదర్శి) కొవ్వూరు వార్డు వైసిపి ఇన్చార్జీలు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఖజానాకు కన్నం.. అన్నదాతల 'ధాన్యం' మాయం!..

## నకిలీ ట్రక్ చిట్టీలతో రూ.91 లక్షల ప్రజాధనం స్వాహా!

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గోదాం చేరకుండానే 10 లారీల వడ్లు గుట్టుచప్పుడు కాకుండా విక్రయం!
ఐకేపీ, పీఏసీఎస్ కేటుగాళ్లు.. సిరిసిల్ల పోలీసుల చేతికి చిక్కిన ఆరుగురు నిందితులు!

**ఆరుగురు నిందితుల అరెస్ట్!**

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భారీ అక్రమాలకు పాల్పడి, నకిలీ ట్రక్ చిట్టీలను సృష్టించి సుమారు రూ.91 లక్షల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన అంతర్-జిల్లా ముఠాను సిరిసిల్ల పట్టణ పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ మహేష్ బి. గిత్ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ కుంభకోణంలో పాల్గొన్న ఆరుగురు నిందితులను సిరిసిల్ల టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

**రూ.14.16 లక్షల నగదు స్వాధీనం - రూ.46.21 లక్షల బ్యాంక్ ఖాతాల ఫ్రీజ్..**

నిందితుల నుంచి పోలీసులు రూ.14.16 లక్షల (ఖచ్చితంగా రూ.14,16,800) నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే వారి వివిధ బ్యాంక్ ఖాతాలలో ఉన్న రూ.46.21 లక్షల (ఖచ్చితంగా రూ.46,21,358) నిధులను ఫ్రీజ్ చేసినట్లు ఎస్పీ వివరించారు. ఈ కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని, నిధుల దుర్వినియోగంపై మరింత లోతుగా విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... పెద్దూర్ అపారెల్ పార్క్ గోదాంలో మేనేజర్‌గా పనిచేస్తున్న కరీంనగర్‌కు చెందిన ఉత్కృం విజయ్ ), అతనితో కలిసి పనిచేస్తున్న వేములవాడ రూరల్ అర్చనపల్లి గ్రామానికి చెందిన వాసాల గణేష్ ప్రధాన సూత్రధారులుగా మారారు. వీరు ఐకేపీ కేంద్రాల నుండి ధాన్యం వచ్చినట్లు అక్రమంగా నకిలీ ట్రక్ చీటీలను తయారు చేశారు. ఈ మోసంలో భాగంగా రుద్రంగి ఐకేపీ కేంద్రం ఇన్-చార్జ్ గడ్డం స్వామి (ూ3) రెండు లారీలకు నకిలీ ట్రక్ చీటీలు జారీ చేయగా, వాటిని ఉత్కృం విజయ్ సివిల్ సప్లై వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. అనంతరం ఆ నిధులను నిందితులు తమలో తాము పంచుకున్నారు .అదేవిధంగా, డి.ఎం.ఓ (ఐమీా) కార్యాలయంలో మండల స్థాయి కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న కమ్మరి రాజశేఖర్ , బద్దెనపల్లి పీఏసీఎస్ కేంద్రం ఇన్-చార్జ్ గాజుల నవీన్ తో కలిసి ఒక లారీ ధాన్యానికి నకిలీ ట్రక్ చీటీని సృష్టించారు. దానిని ఉత్కృం విజయ్‌కు అందించగా, అతను సివిల్ సప్లై వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. దీనికి రాజశేఖర్ ఆమోదం తెలిపాడు. ఆ తర్వాత విడుదలైన నిధులను ఈ ముగ్గురు పంచుకున్నారు.

**గోదాముకు రాకుండానే మాయమైన**





**10 లారీల ధాన్యం..**

ఇంకా పెద్ద ఎత్తున జరిగిన మరో మోసంలో... వివిధ ఐకేపీ కేంద్రాల నుంచి అపారెల్ పార్క్ గోదాంకు వచ్చిన 10 లారీల ధాన్యానికి సంబంధించిన నిల్వలను గోదాంలో దించకుండానే, ఆన్‌లైన్‌లో మాత్రం దించినట్లు రికార్డుల్లో తప్పుగా నమోదు చేశారు. అనంతరం ఆ ధాన్యాన్ని గోదాంలో దించకుండా నేరుగా వేములవాడకు చెందిన చేపూరి మధుకర్ (ూ4)కు అప్పగించారు. మధుకర్ ఆ ధాన్యమును సిద్దిపేటకు చెందిన కమిషన్ ఏజెంట్ చిటుకుల శ్రీకాంత్ (ూ7) ద్వారా వివిధ రైస్ మిల్లులకు విక్రయించి, ఆ విధంగా వచ్చిన భారీ మొత్తాన్ని నిందితులంతా పరస్పరం పంచుకున్నారు. పై మోసాలను మరియు అక్రమాలను గుర్తించిన జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ఎస్. నరసింహ గారు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, డీఎస్పీ నాగేంద్రచారి గారి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక పోలీస్ టీమ్‌ను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నారు. పోలీసులు ఈ కేసులో నిందితుల నుంచి రికవరీ చేసిన నగదు మరియు బ్యాంక్ నిధుల వివరాలను ఈ క్రింది విధంగా వెల్లడించారు:1. ఉత్కృం విజయ్ : తండ్రి: రాజమల్లయ్య, వయస్సు: 36 సంవత్సరాలు, కులం: గౌడ, నివాసం: విద్యానగర్, కరీంనగర్ టౌన్. (పెద్దూర్ అపారెల్ పార్క్ గోదాం మేనేజర్).రికవరీ: ఇతని వద్ద నుండి రూ.2,85,400 నగదు స్వాధీనం, ఇతని ఖాతాలోని రూ.37,65,358 ఫ్రీజ్ చేయబడింది. కమ్మరి రాజశేఖర్ తండ్రి: నర్సయ్య, వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: మండల స్థాయి కో-ఆర్డినేటర్ కులం: మాల, నివాసం: బై నగర్, సిరిసిల్ల టౌన్. రికవరీ: ఇతని వద్ద నుండి రూ.1,50,000 నగదు స్వాధీనం.ూ3. గడ్డం స్వామి : (రుద్రంగి ఐకేపీ కేంద్రం ఇన్-చార్జ్).. చేపూరి మధుకర్ ఏ మధుకర్ : తండ్రి: ప్రసాద్, వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: మల్లికార్జున రైస్ మిల్ ఓనర్, కులం: వైశ్య, నివాసం: సాయినగర్, వేములవాడ టౌన్.రికవరీ: ఇతని వద్ద నుండి రూ.9,81,400 నగదు స్వాధీనం, ఇతని ఖాతాలోని రూ.4,68,555 ఫ్రీజ్ చేయబడింది.ూ5. వాసాల గణేష్ : తండ్రి: గంగయ్య, వయస్సు: 40 సంవత్సరాలు, కులం: పద్మశాలి, వృత్తి: సూపర్‌వైజర్ గోదాం, అపారెల్ పార్క్, పెద్దూర్, సిరిసిల్ల), నివాసం: అర్చనపల్లి గ్రామం, వేములవాడ రూరల్.రికవరీ: ఇతని ఖాతాలోని రూ.8,67,711 ఫ్రీజ్ చేయబడింది.ూ6. గాజుల నవీన్ : తండ్రి: లక్ష్మణ్, వయస్సు: 31 సంవత్సరాలు, కులం: పద్మశాలి, వృత్తి: పీఏసీఎస్ ఇన్-చార్జ్, నివాసం: పద్మనగర్, బద్దెనపల్లి గ్రామం, తంగళ్లపల్లి మండలం.ూ7. చిటుకుల శ్రీకాంత్ : తండ్రి: భూమయ్య, వయస్సు: 45 సంవత్సరాలు, కులం: వైశ్య, వృత్తి: వ్యాపారం, నివాసం: మోహినిపుర స్ట్రీట్, సిద్దిపేట టౌన్. (కమిషన్ ఏజెంట్).ప్రస్తుతం నిందితులు ఉత్కృం విజయ్, 2 కమ్మరి రాజశేఖర్,ూ4 చేపూరి మధుకర్, వాసాల గణేష్,ూ6 గాజుల నవీన్‌లను పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నకిలీ పత్రాలు సృష్టించి, ధాన్యాన్ని అక్రమంగా విక్రయిస్తూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# దుండిగల్ సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యలు అధికారులకు కనిపించవా






## భారతీయ జనతా పార్టీ దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

దుండిగల్ సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యలు అధికారులకు కనిపించవా అని భారతీయ జనతా పార్టీ దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆరోపించారు.సంసారం అంటే పట్టిలేనోనికి పెండ్లి చేసినట్టు ఎవరికీ వారే యమునా తీరే అన్నట్లు ఉందని దుండిగల్ సర్కిల్ పరిధిలోని వివిధ శాఖల అధికారుల తీరు మున్సిపల్, వాటర్ బోర్డు, విద్యుత్ అధికారులు, పోలీస్ అధికారులు అద్దం పడుతుందని అన్నారు.డ్రైనేజీ,మంచి నీరు, కరెంట్, పోలీస్ ల దొంగతనాల విషయం లో స్పందన బాగున్నా, వాహన ప్రమాదాలు స్పీడ్ బ్రేకర్ల నియంత్రణ లో డీలా అయ్యారని ఆరోపించారు.ఎక్కడికక్కడ డ్రైనేజీ, మంచి నీరు వృధాగ ఏరులైపారుతుంది ఎన్ని పిర్యాదులు చేసిన చలించని అధికారులు చెప్పినప్పుడే అయిపోతుందని సమాధానం తరువాత ఎక్కడిగొంగడి అక్కడే ప్రజలు ఎవ్వడైనా ఏమైనా కానీ ప్రజా ఆస్తులు ఏమైనా ఐపోని అని ఆరోపించారు.బీజేపీ నాయకులు గత కొన్ని నెలలుగా డ్రైనేజీ, మరియు మంచి నీరు వృధా మీద పోరాటం చేస్తున్న కొన్ని చోట్లల్లో తాత్కాలిక పనులు చేసి కొన్ని ఇంత వరకు పని ముట్టింది లేదు నానా అవస్థలు పడుతున్న ప్రజలు ఇంకా ఎవరికి చెప్పాలో అర్థం కానీ పరిస్థితి ఉందన్నారు.బౌరంపేట్ మూడు తోవ్వల దగ్గర టీటైమ్ పక్కన చెట్ల మధ్యలో విద్యుత్ అధికారులు కరెంట్ పోల్ కోసం గుంత తొవ్వడం జరిగింది గత పదిరోజుల క్రితం అక్కడ కరెంట్ పోల్ వేయడం వలన పచ్చని చెట్లు తొలగించడం జరుగుతుందని,ఆ చౌరస్తా లో చెట్లు తొలగిస్తే అక్కడ ఉన్న కల కాస్త పోతుంది ఎర్రటి ఎండలో నీడ కోసం నలుగురు నిలబడడానికి అవకాశం ఉంటుందని ప్రత్యామ్నాయ మార్గం చూడమని ఏఈ కి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఆ గుంత తీసిన స్థలం లో వాటర్ లైన్ పగిలిపోయి రోజూ అనేక నీళ్లు వృధాగా పోతున్నాయి ఆ నీళు రోడ్డు మీదకి రాకపోవడం వలన ఎవరు పట్టించుకోవడం లేదు ఐన దాని పరిసరాల్లో రియల్ ఎస్టేట్ ఆఫీస్ లు వ్యాపార సమూహాలు ఉన్న నిత్యం తిరిగే గత, ప్రస్తుత అధికార పార్టీ నాయకులకు ఐన కనిపించడం లేదా కాని ఇది ఎన్నో రోజుల నుండి జరుగుతున్న తీవ్రమైన నీటి నష్టం ఎవడు పట్టించుకోవాలి విద్యుత్ అధికారులా వాటర్ బోర్డు అధికారులా ఏమిటి ఈ దుస్థితి బౌరంపేట్ లో సరిగా నీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. గ్రామం లో దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయి గస్తీ పెంచాల్సిన అవసరం ఉంది పోలీస్ అధికారులకు కూడా విజ్ఞప్తి చేశారు.మరియు ఇప్పటికి ప్రత్యక్షంగా పోలీస్ అధికారులను కలిసి బౌరంపేట్ లో స్పీడ్ బ్రేక్ ల గురించి కూడా అడిగితే అవి వేసిన వారి మీద కేసు అవుతుందని పోలీస్ ల హెచ్చరిక చేయడం జరిగిందన్నారు గత 2 సంవత్సరాల నుండి బౌరంపేట్ లో రోడ్లు కొంచం నయం అయిన తరువాత వాహనాలు అతివేగం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి ఇప్పటికే ముగ్గురు ప్రాణం పోయింది పలువురు క్షతగాత్రులయ్యారు వివిధ వాహనాల వేగానికి ఇండ్లలోంచి స్కూల్ నుండి బయటకు రావడానికి భయపడుతున్న అన్నారు.బౌరంపేట్ లో ప్రధాన దేవాలయం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో, ప్రభుత్వ పాఠశాల సమీపంలో, చెరువు కు వెళ్లే రోడ్డు దగ్గర ఇందిరమ్మ కాలనీ వెళ్లే రోడ్డు దగ్గర మల్లన్న గుడి మోర్కెట్ దగ్గర ఇతర అవసరం ఉన్న చోట తప్పనిసరిగా స్పీడ్ బ్రేకర్లు వేయాల్సిన అవసరం ఉన్నది అన్నారు.దయచేసి ప్రజా ఆగ్రహానికి గురికాకముందే అధికారులు వెంటనే స్పందించి బస్తీ బాట పట్టి వివిధ సమస్యలకు పరిష్కరశీ చూపాలని కోరారు.

# వర్షాకాల సన్నద్ధత - సమన్వయ సమావేశం

## షాద్ నగర్ టౌన్ సిఐ సీతారాం అధ్యక్షతన స్థానిక అధికారులతో సమావేశం నిర్వహణ

## హాజరైన పలు శాఖల అధికారులు

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో వర్షాకాల సన్నద్ధతకు సంబంధించి ఒక సమన్వయ సమావేశం నిర్వహించబడింది. షాద్‌నగర్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓ సీతారాం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో షాద్‌నగర్ ట్రాఫిక్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓ శంకరయ్య, ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దార్ రాకేష్, మండల పంచాయతీ అధికారి మరియు రెవెన్యూ, సాగునీటి పారుదల, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు. వరదలు మరియు నీటి నిలకడకు అవకాశమున్న ప్రాంతాలను గుర్తించడం మరియు సంబంధిత శాఖలకు అవసరమైన నివారణ సూచనలు జారీ చేయడంపై సమావేశంలో చర్చలు జరిగాయి.అనంతరం, పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, సాగునీటి పారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రతినిధులతో కలిసి అయ్యవారిపల్లి వాగు వద్ద సంయుక్త తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా వరద ముప్పు పొంచి ఉన్న స్థానాలను గుర్తించి, అవసరమైన చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేయడం, రాత్రి వేళల్లో హెచ్చరికల కోసం రిఫ్లెక్టివ్ బోర్డులు అమర్చడం మరియు ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించడంపై సంబంధిత శాఖలకు అత్యధిక ప్రాధాన్యతపై చర్యలు చేపట్టాలని సూచనలు జారీ చేశారు.వర్షాకాలంలో అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు మరియు శాఖల మధ్య సత్వర సమన్వయం సాధించేందుకు, సంబంధిత అన్ని అధికారులతో కూడిన ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేయడమైంది. ఇది క్షేత్రస్థాయిలో తక్షణ సమాచార మార్పిడికి మరియు అంతర్-శాఖీయ సహకారానికి దోహదపడనుంది.





# సాయి అనురాగ్ కాలనీలో సెక్యూరిటీ కార్యాలయం ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలోని సాయి అనురాగ్ కాలనీలో నిర్వహించిన సెక్యూరిటీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యాలయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యాలయాలు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, జనార్దన్ రావు, శంకర్రావు, కిరణ్, భాష, విక్రం తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం.. మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..






**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి డివిజన్ లింగంపల్లి విలేజ్ లో ప్రజల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ముఖ్య అతిథులుగా హాజరైన పిఏసీ ఛైర్మెన్, శాసనసభ్యులు అరెకపూడి గాంధీ , యాదవ కో ఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మెన్ రఘునాథ్ యాదవ్ , హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు తో కలిసి కమ్యూనిటీ హాల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా డివిజన్‌లో మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నామని.. నూతన కమ్యూనిటీ హాల్ ద్వారా స్థానికులకు వివిధ సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం లభిస్తుందని అన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండేలా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టినామని, భవిష్యత్తో కూడా డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.అనంతరం లింగంపల్లి విలేజ్, వెంకట్ రెడ్డి కాలనలో నెలకొన్న పలు సమస్యలపై పాదయాత్ర చేస్తూ పర్యవేక్షించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులను ఆదేశించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రారంభోత్సవంలో పాల్గొన్న స్థానిక నాయకులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మి నారాయణ గౌడ్, జి జనార్దన్ రెడ్డి, కే రాంచందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు మెంబర్ కవిత, వార్డు మెంబర్ శ్రీకళ, వార్డు మెంబర్ రాము, లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, రాజ్ కుమార్, రవీందర్, రమేష్, రవి, సాయన్న, రాజారెడ్డి, కోదండరాం, పాండు ముదిరాజ్, గఫుర్, పొట్ట మల్లికార్జున్, బాలరాజ్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, నర్సింహా, కుమార్, వెంకటేశ్వర్లు, ఖాజా పాషా, అజీమ్, మహేందర్ సింగ్, మొయిస్, రాజు యాదవ్, రవి, అహ్మద్, శేఖర్, జ్ఞానేశ్వర్, రేణుక, రాజు, స్రవంతి, ఖంసమ్మ, బసుదేవ్, కిషోర్ యాదవ్, పులి సాయి, శివరాం యాదవ్, రఘు యాదవ్, భరత్ గౌడ్, హరీష్ యాదవ్, రేవంత్, నరేష్, కిరణ్ ముదిరాజ్, సల్మాన్, కే విజయ్ యాదవ్, హరీష్ ముదిరాజ్, మహేష్ దేవులపల్లి మహిళలు చంద్రకళా, సుజాత, కుమారి, కళ్యాణి, లక్ష్మి, ముంతాజ్ బేగం, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలి

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 125 - గాజుల రామారం డివిజన్ మల్లారెడ్డి నగర్ లో బిఆర్ఎస్ నాయకులు కస్తూరి బాల్ రాజ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.నేడు పుట్టినరోజు జరుకుంటున్న సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పేద మహిళలు, మహిళా కార్మికురాల్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వివిధ ప్రజా సమస్యలను పరిష్కరించాలని నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించిన భాజపా నాయకులు



**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

నిజాంపేట మరియు బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా మహమ్మద్ సబీర్ అలీ ని కలిసి వివిధ సమస్యల పైన చర్చించి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ డంప్ యార్డ్ సమస్య వలన సంబంధిత కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఇంప్లిమెంట్ చేయడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపవచ్చని ఈ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టం నిజాంపేట సర్కిల్లో ఇంప్లిమెంట్ చేయాలని అలాగే బండారి లేఔట్ కాలనీ ఇంటర్నల్ రోడ్స్ అన్నీ కూడా పాడైపోయి ఉన్నాయని వాటిని వెంటనే మరమతు చేయించాలని కాలనీకి అనుకొని ఉన్న తురకచెరువు సుందరీకరణ పనులు నత్తనడకన సాగుతున్నాయని రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే పాపయ్య కుంట సంబంధించి అభివృద్ధి పనులను కూడా వెంటనే చేపట్టాలని, అలాగే డ్రైనేజీ తూములకు సంబంధించి వరద నీరు పోయే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కమిషనర్ కి తెలియజేశారు అలాగే నిజం పేట సర్కిల్ కు సంబంధించి వివిధ కాలనీలలో ఉన్న కమ్యూనిటీ హాల్స్ క్రీడా ప్రాంగణాలకు సంబంధించి ఓపెన్ టెండర్ విధానం ద్వారా అలాట్మెంట్ చేయాలని ఇప్పటికే టెండర్ పూర్తయిన వాటిని గుర్తించి తిరిగి టెండర్ కి పిలవాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడం మే కాకుండా అనాధ కలిగిన చట్టబద్ధతలేని వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని నిజాంపేట సర్కిల్లో డబుల్ ఓట్లు ఉన్న వాళ్ళ సంఖ్య ఎక్కువగా ఉందని నిజాంపేట సర్కిల్లోని దాదాపు 109 పోలింగ్ బూతులు ఉన్నాయని పోలింగ్ బూతులకు సంబంధించి ఏ విధంగా అయితే ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు హద్దులను ఏర్పాటు చేయడం జరిగిందో అదేవిధంగా ఆ పోలింగ్ బూత్ పరిధిలో నివసిస్తున్న సంబంధిత ఓటర్లు కూడా అదే పోలింగ్ బూత్ పరిధిలోకి వచ్చే విధంగా ఇంటిగ్రేట్ చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కమిషనర్ గారికి తెలియజేశారు కమిషనర్ గారు స్పందిస్తూ డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని సమస్యలన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సచిన్, సెక్రటరీ సతీష్ కృష్ణ, పాండు, కౌశిక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో బీఎల్‌ఏలు కీలక పాత్ర పోషించాలి.

### ప్రతి అర్హత ఓటరు జాబితాలో ఉండేలా సహకరించాలి.

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) క్రియాశీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కోరారు. ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించి శనివారం హనుమకొండలోని లాల్ బహదూర్ కళాశాలలో వరంగల్ తూర్పు నియోజకవర్గ బూత్ లెవల్ ఏజెంట్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఓటర్ల జాబితా సంపూర్ణంగా, పారదర్శకంగా రూపొందేందుకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు)తో పాటు బూత్ లెవల్ ఏజెంట్ల బాధ్యత కూడా ఎంతో కీలకమని తెలిపారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో నుంచి మిస్ కాకుండా ప్రతి ఇంటికి వెళ్లి సంబంధిత ఫారాలను అందజేసి నమోదు ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మాత్రమే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతుందని, మరణించినవారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారినవారు లేదా ఒకే వ్యక్తి పేరు రెండుసార్లు నమోదైన సందర్భాల్లో మాత్రమే పేర్ల తొలగింపు చేపడతామని స్పష్టం చేశారు. మ్యాపింగ్ ప్రక్రియకు ఈ తొలగింపులకు ఎలాంటి సంబంధం లేదని వివరించారు. ఓటర్లకు కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు లేదా సందేహాలు ఉన్నా వాటి పరిష్కారం కోసం ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రతి గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, కార్యక్రమానికి




సంబంధించిన సందేహాలు, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరిస్తామని చెప్పారు. బీఎల్‌ఏలు తమకు ఎదురయ్యే సమస్యలను ఈ సమావేశాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద అవసరాన్ని బట్టి అదనపు బూత్‌ల ఏర్పాటు కూడా చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, సమగ్రంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించిన విధివిధానాలు, అనుసరించాల్సిన ప్రక్రియలు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై మాస్టర్ ట్రైనర్ సందీప్ కుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు. ఓటర్ల నమోదు, ధృవీకరణ, ఫారాల నిర్వహణ, అర్హత ప్రమాణాలు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల అమలు వంటి అంశాలను వివరంగా వివరించారు. అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) వ్యక్తం చేసిన సందేహాలకు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు మహ్మద్ ఇక్బాల్, శ్రీకాంత్, బూత్ లెవల్ ఏజెంట్లు, ఎన్నికల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల అనారోగ్యంతో మరణించిన.

### రేకులపల్లి నరసయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన.

### మిత్ర పరపతి సంఘం సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శనివారం శంభునిపేట 41వ డివిజన్లో రేకులపల్లి నరసయ్య అనారోగ్యంతో మరణించినారు అది తెలుసుకొని ఫ్యామిలీ మిత్ర పరపతి సంఘం సభ్యులు కుటుంబ సభ్యులకు పరామర్శించి నరసయ్య చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు . ఈ కార్యక్రమంలో కర్నే రవీందర్ శంకేష్ కుమార్,నిమ్మల సదానందం, యాదవ్ డైరీ నాగరాజు, జనగా మల్లికార్జున్, శంకేష్ వెంకటేశ్వర్లు, నవీన్ రెడ్డి, బైరి హరినాథ్,మచ్చ హరి శంకర్, రవీందర్, బక్కి నాగేందర్ ఫ్యామిలీ మిత్ర సంఘ సభ్యులు ఉన్నారు.



# వరంగల్ తూర్పు నియోజకవర్గ నిరుపేదల జీవితాలకు కాంగ్రెస్ పార్టీ ఓ వెలుగు.

### బస్వరాజు సారయ్య నిమ్స్ హాస్పటల్లో వైద్య చికిత్స నిమిత్తం ఎల్‌ఓసి అందజేత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు గిర్మాజిపేటకు చెందిన పోలేపాక రేణుక నరాల సంబంధించిన వ్యాధితో బాధపడుచున్నందున చికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రి వైద్యులను సంప్రదించగా, వైద్యులు ఆమెకు పరీక్ష నిర్వహించి ఆమె చికిత్స నిమిత్తం ఐదు లక్షల రూపాయల అవసరం అవుతాయని తెలియజేశారు. పేద కుటుంబానికి చెందిన ఆమె వైద్యం కోసం అంత మొత్తాన్ని వెచ్చించే స్తోమత లేకపోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి ని సంప్రదించగా, వారు ఇట్టి విషయాన్ని గత ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయానికి ఆర్థిక సహాయం కోసం సిఫారసు చేయగా, ముఖ్యమంత్రి కార్యాలయం వెంటనే స్పందించి, చికిత్స నిమిత్తం అవసరమయ్యే 5 లక్షల రూపాయలకు గాను ఎల్‌ఓసి జారీ చేయడం జరిగిందని,
నేడు అట్టి ఎల్‌ఓసిని పోలేపాక రేణుక కుటుంబ సభ్యులకు బస్వరాజు సారయ్య కు అందించడం జరిగిందని, దానికి వారు సీఎం రేవంత్ రెడ్డి కి, ఎం. ఎల్. సీ. బస్వరాజు సారయ్య కు జన్మంతం రుణపడి ఉంటామని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని, ఇట్టి కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు టైగర్ నల్లగొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు బస్వరాజు శిరీష- శ్రీమాన్, తత్తరి లక్ష్మణ్, సోషల్ మీడియా వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొలుగుడ్డు శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం సీనియర్ నాయకురాలు గిరిగిరి పుష్పక్క, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. బయ్యా సాంబమూర్తి, కట్కూరి అన్వేశ్, 41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సన్నీ, లతో పాటు తదితరులు పాల్గొన్నారని బస్వరాజు సారయ్య తెలిపారు.



# చింతకాని సీఎం సభకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

### ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 20:**

చింతకాని మండలంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో రైతుమేళా నిర్వహించనున్నట్లు, అట్టి రైతు మేళా లో ఈ నెల 30 న ముఖ్యమంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నే సభ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మూడురోజుల పాటు నిర్వహించే రైతు మేళా, ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రైతు మేళా విజయవంతానికి పకడ్బందీ ప్రణాళిక, సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో కార్యచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈనెల 28, 29, 30 తేదీల్లో మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో రైతు మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 150 స్టాల్స్ ఏర్పాటు చేసే ఈమేళాకు జిల్లా నుండి రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని వ్యవసాయాన్ని పండుగలా మార్చుకోవాలని, ఈ అవకాశాన్ని అన్న దాతలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. శాస్త్రవేత్తలు రైతు మేళాలో పాల్గొననున్నందున వారికి బస, రవాణా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతు మేళాకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో శ్రీరామ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. పురందర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, పిడి మెప్మా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు 'పీఎస్‌ఆర్' భరోసా

### 44 కుటుంబాలకు ?10వేల చొప్పున ఆర్థిక సహాయం

### మంత్రి పొంగులేటి సూచనతో ట్రస్ట్ వితరణ

**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 20:**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గత నెల మరణించిన వ్యక్తుల కుటుంబాలకు పీఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కొండంత అండగా నిలిచింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శనివారం బాధిత కుటుంబాలను నేరుగా కలిసి ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 44 కుటుంబాలకు ఒక్కో ఇంటికి ?10,000 చొప్పున నగదును పంపిణీ చేశారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న తమను ఆదుకునేందుకు మంత్రి పొంగులేటి, ట్రస్ట్ ప్రతినిధులు ముందుకు రావడంపై బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు బానోత్ కిశోర్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్, గోనె భుజంగ రెడ్డి, వెంపటి రవి, వీరా రెడ్డి, మహేష్, భద్రకాళి, నూకల రామ్ మోహన్ రెడ్డి, రంజిత్ నాయక్, వెంకట నారాయణ, సాయి, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.



# భద్రకాళి వేద పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానం.

### శ్రీ భద్రకాళీ సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమునందలి శ్రీ భద్రకాళీ సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయమునందు వైదిక స్మార్త ఆగమము, తైత్తరీయ కృష్ణయజుర్వేదాధ్యయనంలో ప్రవేశం కొరకు ఆసక్తి గల విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవని దేవస్థాన కార్యనిర్వహణాధికారి/సహాయ కమీషనర్ రామల సునీత తెలిపారు. మాతృభాషలో చదవగలిగి, రాయగలిగిన విద్యార్థులు 8 నుండి 12 యేళ్ళ మధ్య వయస్సు గలిగి ఉపనయన సంస్కారం, ఉపాకర్మోత్సర్జనములు పూర్తి ఐనవారు సంధ్యావందనం, అగ్నికార్యం, బ్రహ్మయజ్ఞంలు కంఠస్థం అయివుండి స్వయముగా అనుష్ఠానము జరుపుకోగలిగినవారు మరియు 10 సంస్కృత శబ్దములు (7 విభక్తులు) కంఠస్థం అయివున్నవారు పాఠశాలలో అధ్యయనము చేయుటకు అర్హులని తెలిపారు. దరఖాస్తు ఫారాలను భద్రకాళీ దేవస్థానం, వరంగల్ వారి వేదపాఠశాల యందు తేది 21-06-2026 నుండి ఇవ్వబడును. విద్యార్థులు పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను 27-06-2026 వరకు వేదపాఠశాల కార్యాలయమునందు అందజేయగలరనీ తెలిపారు.

# శాలినీనగర్‌లో కుక్కల దాడిలో బాలికకి తీవ్ర గాయాలు.

### ఎంజీఎం ఆసుపత్రిలో బాలికని పరామర్శించిన.

### బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

### నగరంలో అనేక చోట్ల చిన్నారులపై వీధి కుక్కల స్వైరవిహారం.

### కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై రవికుమార్ మండిపాటు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరంలో కుక్కలు, కోతులు స్వైరవిహారం చేస్తుంటే మున్సిపల్ కార్పొరేషన్ ఏం చేస్తోంది?.. ప్రజల సొమ్ముతో జీతాలు తింటూ ప్రజల ప్రాణాలనే గాలికొదిలేస్తారా?
బాధిత కుటుంబానికి మెరుగైన వైద్యం, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్.
వరంగల్ నగరంలోని లేబర్ కాలనీ శాలినీనగర్‌లో వీధి కుక్కల దాడిలో ఏడాదిన్నర బాలిక తీవ్రంగా గాయపడటం పట్ల బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఎంజీఎం ఆసుపత్రికి చేరుకుని, చికిత్స పొందుతున్న బాలుడిని పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ.. బిహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలు రీతు, అజయ్ దంపతులు బతుకుదెరువు కోసం ఇటీవల వరంగల్ నగరానికి వలస వచ్చారని తెలిపారు. భవన నిర్మాణ పనుల్లో భాగంగా శాలినీనగర్‌లో తల్లిదండ్రులు పని చేసుకుంటుండగా, ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడం అత్యంత దారుణమన్నారు. ఈ దాడిలో బాలిక ముఖం, చేతులపై తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత బాలిక పరిస్థితిని పరిశీలించిన అనంతరం గంట రవికుమార్ ఎంజీఎం ఇన్చార్జ్ సూపరింటెండెంట్ మరియు సంబంధిత జూనీ వైద్యులతో మాట్లాడారు. బాలిక ఎటువంటి లోటు లేకుండా తక్షణమే



అత్యుత్తమ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, త్వరగా కోలుకునేలా ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని కోరారు. నగరంలో వీధి కుక్కల అదుపుపై మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని గంట రవికుమార్ ధ్వజమెత్తారు. స్థానిక శాసనసభ్యురాలు, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. నగరంలో వరుసగా కుక్కల దాడులు జరుగుతున్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మొద్దునిద్ర వీడి, నగరవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కోతులు, కుక్కల దాడుల నుండి చిన్నారులను, నగర ప్రజలను కాపాడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, రాష్ట్ర నాయకులు పోలేపాక

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISH-NU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

# కార్పొరేట్ పాఠశాల ల పేరుతో విద్యా దోపిడీ.

## పట్టించుకోని విద్యాధికారులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

స్టేషన్ ఘనపూర్ లో కార్పొరేట్ పాఠశాలల పేరుతో విద్యా దోపిడీ యద్దేచ్ఛగా సాగుతుంది. దీనికి సంబంధిత విద్యాధికారులు సహకరిస్తున్నారని వామపక్ష విద్యార్థి సంఘాలు ఏ ఐ ఎస్ ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ ఆరోపించాయి. శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శివునిపల్లి లోని శ్రీచైతన్య పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్బంగా వామపక్ష సంఘాల నాయకులు ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎం డి యునుస్, పస్తం పృథ్వీరాజ్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ లో ప్రైవేట్ పాఠశాల లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి అని అన్నారు కనీస అనుమతులు లేకుండా కనీస వసతులు లేకుండా కార్పొరేట్ పేరుతో యాద్దేచ్ఛగా పాఠశాల లను తెరుస్తున్నారని జదీూజు పర్మిషన్ లేకుండానే జదీూజు అంటూ ప్రచారం చేసుకొని అడ్మిషన్స్ తీసుకుంటున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని అన్నారు. శ్రీచైతన్య అని ఫేక్ పేరుతో పాఠశాలను తెరిచి అమాయక తల్లితండ్రుల నుండి అడ్డగోలుగా ఫీజులు వసూలు చేసి వాళ్ళ రెక్కల కష్టాన్ని దోచుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా తల్లితండ్రులు ఒకటికి రెండు సార్లు ఆలోచించి తమ పిల్లల్ని పాఠశాల లో జాయిన్ చేయాలనీ కోరారు పర్మిషన్ లేని స్కూల్ లలో చేర్పించి వారి పిల్లల భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు నీరటి సంతోష్, బుస్సా రోహిత్, తిరుపతి, ఎస్ ఎఫ్ ఐ నాయకులు భాషాకర్ల మణీత్ రాజ్, రాకేష్, బానోత్ సంతోష్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు జానీబాబా, బి ఆర్ ఎస్ వి నాయకులు లకావత్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# బీసీ జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ కు బెదిరింపు ఫోన్ కాల్ చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి.

### బీసీ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను నర్సంపేట పట్టణానికి చెందిన సలేంద్ర రాజు అనే వ్యక్తి గురువారం రాత్రి సమయంలో ఫోన్ చేసి ఇష్టానుసారంగా నానా బూతులు తిట్టడంతో పాటు నా దగ్గర రౌడీ షీటర్లు ఉన్నారు నిన్ను కిడ్నాప్ చేసి చంపేస్తా అని బెదిరింపులకు గురి చేసిన సలేంద్ర రాజు వల్ల మా నాయకునికి ప్రాణహాని ఉందని అన్నారు. కావున పోలీసు ఉన్నతాధికారులు స్పందించి బెదిరింపు కాల్ చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్, కార్యదర్శులు నూనె రంజిత్ కుమార్, శీరంశెట్టి రాజేందర్ లు పాల్గొన్నారు.



# డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభం

**నీలగిరి వార్త కరీంనగర్**

కరీంనగర్ జిల్లా లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యా లయం 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు చివరి తేది 7 ఆగస్టు 2026 అని ప్రభుత్వ మహిళల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వరలక్ష్మి, కోఆర్డినేటర్ డా.మనోజ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్, ఐఐటి, డిప్లొమా విద్యార్థులు, టిఎస్ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసి రశీదు పొందాలని సూచించారు. ఇతర సమాచారం కోసం 738 292 9755 నంబర్ కి కాల్ చేసి సంప్రదించాలని కోరారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కక్ష పూరితంగా వ్యవహరిస్తుంది..

## దేశానికి అన్నం పెట్టె రైతుపై, కాంగ్రెస్ కక్ష కట్టి ఇబ్బందులపాలు చేస్తుంది

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ చెల్మడ ఇంటి వద్ద బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆనాడు బీఆర్ఎస్ పార్టీ అధినేత, కేసిఆర్ రైతులకు అండగా ఉంటూ, వారి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారు...కల్లాల్లో పోసిన వడ్లను, తడిసిన దాన్యాన్ని చివరిగింజ వరకు కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొనుగోలు చేశారు - కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఒక్క హామీని, 6గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైంది.

- అప్పటి కేసిఆర్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనిని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే మళ్లీ కేసిఆర్ రావాలని అంటున్నారు....

- అబద్దాలతో గద్దెనెక్కిన సర్కార్... రేవంత్ సర్కార్... రైతులు, రాష్ట్ర ప్రజలు ఇబ్బందులతో అల్లాడుతున్నారు..

- రైతులను ఆనాధలు చేయాలనీ రేవంత్ సర్కార్ చూస్తుంది... కానీ వారికీ అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంది......

- రైతుల గోసలను, ప్రభుత్వానికి తెలిజేయసేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేశాం...

- 2కోట్ల 30 లక్షల ఎకరాలకు కేసిఆర్ ఆనాడు రైతులకు సాగు నీరు అందించారు...

- యూరియా కోసం యాప్ ఎందుకు... యూరియా కావాలంటే క్యూ కట్టలా...? చెప్పులు లైన్ లో పెడుతున్నారు....

- రైతులకు ఇస్తానన్న బోనస్ ఏమాయె... రైతులు పండించిన వడ్లను కోనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి అడ్డంకి ఏంటని..? రైతులంటే ఎందుకంత కోపం...?

- కాళేశ్వరం నిర్మాణం చేశాకే, రైతులకు సాగునీరు అందించారు కేసిఆర్... కాళేశ్వరంతో రాజకీయం చేస్తుంది రేవంత్ సర్కార్

- రైతులను బయపెడుతున్న ప్రభుత్వం... కాంగ్రెస్ ప్రభుత్వమే...!

- కాంగ్రెస్ సర్కార్ వచ్చాక...
- ఏ రైతైనా సంతోషంగా ఉన్నారా.?

- కాంగ్రెస్ పాలన అంటేనే రాక్షస పాలన...

- ప్రభుత్వం విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు రైతుల గోస కనిపిస్తలేదా... ఇక్కడ ఉన్న రైతంగానికి సమాధానం చెప్పాలి..

- రైతులు ఇప్పుడు పంట వేస్తామంటే సాగు నీరు లేరు. రైతుల పంట ఎలా పండించాలి... సాగు నీరు ఇస్తారా.. ఇవ్వరా....?

- అన్నిరంగాల్లో రైతులను ఆదుకున్నది ఆనాటి కేసిఆర్ ప్రభుత్వమే...

- యూరియా బుకింగ్ అనే ఆలోచన.. అనేది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత ఆలోచనకు నిదర్శనం..





- రైతులు.. స్మార్ట్ ఫోన్ లలో యూరియా ఎలా బుకింగ్ చేసుకుంటారు... రైతులను ఇబ్బందులు పెట్టడమే మీ ప్రభుత్వ లక్ష్యమా...

- రైతులకు ఇస్తానన్న రైతుబంధు ఏది..? అసలు ఇస్తారా.. ఇవ్వరా.?

- కేంద్రం ప్రకంటించే పంటలకే రాష్ట్ర ప్రభుత్వం కొంటామని చెప్పడం సిగ్గుచేటు....

- దరిద్రమైన పాలన. కాంగ్రెస్ పాలన.. రైతులను కంఠతడి పెట్టిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం...

- తెలంగాణ ప్రజలంతా కేసిఆర్ రావాలని కోరుకుంటున్నారు.. కేసీఆర్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు.

- - ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ అరుణా రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, ప్యాక్స్ చైర్మన్ లు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, సింగిల్ విండో వైస్ చైర్మన్ లు మానుపాటి భూమిరెడ్డి, కాశ వేణి మహేష్, సీనియర్ నాయకులు గడ్డం హన్మండ్లు, అజిత్ రావు, రవి కుమార్, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, గోస్కుల రవి, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, గోలి మహేశ్, మారం కుమార్, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, మండల నాయకులు, అన్ని మండలాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై విస్తృత అవగాహన కల్పించాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తాళ్లపూడి నియోజకవర్గ సహాయ ఎన్నికల నమోదు అధికారిలక్ష్మీ లావణ్య సూచించారు .శనివారం తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ --2026 అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఓటరు జాబితా శుద్ధీకరణ ప్రక్రియలో ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా గణన ఫారాన్ని పూర్తి చేసి అవసరమైన ఆధార పత్రాలతో బూత్ స్థాయి అధికారికి ( బి ఎల్ ఓ ) అందజేయాలని కోరారు. ఈ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు తదితర వివరాలు ఖచ్చితంగా నమోదు అవుతాయని వివరించారు.అనంతరం అన్నదేవరపేట గ్రామంలో ఏ ఈ ఆర్ వో గణన ఫారాల పంపిణీ, ధృవీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ఫారాల పంపిణీ, వివరాల సేకరణను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిర్ణయం ఆమె పిలుపునిచ్చారు.



# మంచి మనసు చాటుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లోని ఆశిరెడ్డిపల్లి అనుబంధం గ్రామమైన గొల్లపల్లి బడి కొద్ది సంవత్సరాలుగా మూత పడి పోయింది ఇటీవల గ్రామస్తుల సహకారంతో మండల విద్యాధికారి వినయకుమార్ సహకారంతో గ్రామ సర్పంచ్ బొజ్జ మల్లేశం యాదవ్ పాఠశాలను గౌరవ జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ చేతుల మీదుగా పున:ప్రారంభించారు పిల్లలు ఎక్కువ సంఖ్యలో చేరడంతో శ్రీధర్ మరియు సిఆర్పి కటుకూరి వినయ్ కుమార్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా సేమలందిస్తున్న క్రమంలో పిల్లలకు పలకలు బలపాలు నోట్ బుక్ లు వాష్ రూమ్ బాకెట్స్ మరియు మగ్గులను ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ అందించారు ఈ కార్యక్రమంలో మాజి ఉపసర్పంచ్ బొజ్జ దేవయ్య గ్రామ యువకులు పర్శరాం, రాజు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



## వాహనాలు నడిపేటప్పుడు ప్రజలు తప్పకుండా హెల్మెట్ ధరించాలి పోలీసుల అవగాహన సదస్సు.

**కోటగిరి, జూన్ 20, నీలగిరి వార్త ప్రతినిధి**

కోటగిరి మండల కేంద్రంలోని గ్రామ ప్రజలకు యువకులకు వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్సై శ్రీనివాస్ శనివారం సూచించారు. ప్రజలు యువకులు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెల్మెట్లు ధరించి ఆత్మ రక్షణ కాపాడుకోవాలని ఎస్సై వివరించారు ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే నష్టపోయేది మీరేనని కుటుంబాలు రోడ్డున పాలవుతాయని వాటిని గుర్తించుకొని పిల్లలకు వాహనాలు ఇచ్చే మందు పిల్లలకు హెల్మెట్ ధరించి జాగ్రత్తగా నడపమని సూచనలు తల్లిదండ్రులు పిల్లలకు చెప్పాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి గ్రామ ప్రజలు యువకులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## సంకేపల్లి అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని సంకేపల్లి గ్రామంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ శశికిరణ్మయి ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ లక్ష్మి ఆధ్వర్యంలో నూతనంగా అడ్మిషన్ పొందిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు పిల్లలకు పోషక ఆహారాలతో కూడిన పదార్థాలు ఇవ్వబడును మరియు ప్రత్యేక శ్రద్ధ చూపించారు బడునని అంగన్వాడి టీచర్ లక్ష్మి తెలిపారు మరియు 03 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రంలో అడ్మిషన్ తీసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమం లో ఆయా తల్లులు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు





## ఇది నా విజయం కాదు.. దేశభక్తుల విజయం!

### తిరంగా యాత్ర కేసు కొట్టేయడంతోలడ్డు యాదవ్ సంబరాలు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 20:**

తిరంగా యాత్ర చేసినందుకు పోలీసులు తనపై పెట్టిన కేసులను న్యాయస్థానంకొట్టివేయడంతో భగత్ సింగ్ యువసేన నాయకులు పెద్ద ఎత్తున్న సంబరాలుజరుపుకున్నారు.బేగంబజార్ ఛత్రి వద్ద భగత్ సింగ్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి చౌరస్తా వద్ద బాణాసంచా పేల్చి మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలుజరుపుకున్నారు.ఈ సందర్భంగా లడ్డు యాదవ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 2024 ఆగష్టు 15వ తేదీన బేగంబజార్ ఛత్రి వద్ద నుండి భగత్ సింగ్ యువసేన ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు.. ఈసందర్భంగాషాహినాయత్ గంజ్ పోలీసులు తనపై సుమోటోగా ఎలాంటి ఆధారాలు లేకుండా కేసును నమోదు చేసారని అయన తెలిపారు.. ఈ కేసును నాంపల్లి న్యాయస్థానం విచారణ చేపట్టి కొట్టివేసిందని అయన వెల్లడించారు.. ఈ కేసులో పోలీసులు న్యాయస్థానానికి ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో తన వైపు న్యాయం గెలిచిందని ఆనందం వ్యక్తం చేశాడు.. ఇది నా సొంత విజయం కాదని దేశ భక్తుల విజయం, ఇదే స్ఫూర్తితో ఆగష్టు 15న భారీ తిరంగా యాత్రను నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువసేన నాయకులు గోరక్షక్ దళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ యాదవ్, సూర్య శుక్ల, సుమిత్ యాదవ్, రాహుల్ ఓజా, విక్కీ సింగ్, కన్నయ్యలాల్, తదితరులు పాల్గొన్నారు.



## ఏఐటీయూసీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం...

### ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య పాల్గొన్నారు...

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త....**

కామారెడ్డి జిల్లా కమిటీ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా.ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య గారు హాజరు కావడం జరిగింది అనంతరం సమావేశానికి సభ అధ్యక్షతన బాలరాజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి విస్తృతస్థాయి కార్మిక సంఘాల సమావేశంలోూ×ుఖజ రాష్ట్ర కార్యదర్శి. ఓమయ్య మాట్లాడుతూ కార్మికుల నాలుగు లేబర్ కోడ్ రద్దుచేసి కార్మికులకు పని గంటలు కనీస వేతనాలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను చిన్నచూపు చూస్తున్నారని ఆయన అన్నారు పని గంటలు పెంచుతూ కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికులను కనీసం సుప్రీంకోర్టు జీవ ప్రకారం 26, వేతనాలు ఇవ్వాలని అదేవిధంగా న్యాయమైన వేతనాలతో సంక్షేమ హక్కులు ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత. కల్పించే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదని ఆయన అన్నారు 56 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని ఆయన అన్నారు అదేవిధంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు ఇప్పటికైనా కార్మికులకు కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా రక్షణ కల్పించాలని న్యాయమైన వేతనాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు మున్సిపల్ కార్మికులు సివిల్ సప్లై హమాలీలు బీడీ కార్మికులు మధ్యాహ్న భోజన కార్యములు హమాలీలు వీరికి ఇలాంటి పని భద్రత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడం లేదని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు ఇప్పటికైనా కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలని బీడీ ప్రదేశంలో పది లక్షల మంది పనిచేస్తున్న చాలీచాలని వేతనాలు ఇవ్వడం జరుగుతుందని వారికి నాణ్యమైన ఆకు వేతనాలు ఇవ్వాలని అనేక బీడీ కంపెనీలు జిల్లాలో కార్మికులను దోపిడీ చేస్తున్నారని కార్మికుల వద్ద 1000 బీడీ లతో దోపిడీ చేస్తున్నారని చర్చలు జరిపిన వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరమని ఆయన అన్నారు అదేవిధంగా మున్సిపల్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల వేతనాలు పని భారం పెరుగుతున్న కనీస వేతనాలు ఇప్పటికే అమలు చేయకుండా ధరలు పెట్రోల్ గ్యాస్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర ధరలు ఆకాశానంటుతున్న కార్మికులకు మాత్రం 10000 మున్సిపల్ కార్మికులకు 15000 రూపాయలు చెల్లించడం జరుగుతుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై హమాలీలకు మున్సిపల్ ఆమాలీలకు ఆసుపత్రి కార్మికులకు బిడి రంగంలో పనిచేస్తున్న కార్మికులకు హమాలీలకు ఇతర అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పించాలని వారితో ఎక్కువ పని చేయించుకుని చాలీచాలని వేతనాలు చెల్లించడం వల్ల ఇల్లు గడిచే పరిస్థితి లేదని కార్మికుల సంఘ నాయకులు డిమాండ్ చేశారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దిగివచ్చి కార్మికులకు ఇవ్వాల్సిన 26 వేల వేతనాలు పగడ్బందీగా అమలు చేయాలని వారు అన్నారు అదేవిధంగా రేనియెడల భవిష్యత్తులో జరిగే ఆందోళన కార్యక్రమాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు సివిల్ సప్లై కార్మికులు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు. మధ్యాహ్న భోజనం కార్మికులు బీడీ కార్మికులు హమాలీ కార్మికులు. పల్లె దవాఖాన డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం క్యాడర్ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య. కామారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి పి బాలరాజ్ గౌరె బాలరాజ్. మున్సిపల్ జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్ రాజు ఆర్ లక్ష్మణ్ రాజేందర్ సివిల్ సప్లై జిల్లా అధ్యక్షులు బాజీ సాయిలు కృష్ణ. ఆస్పత్రి కార్మికులు ఎండి రఫీక్. శ్రీనివాస్. సలీం. తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు అనుముల గంగాధర్ కుంచె శ్రీనివాస్ రాజేష్, సిద్ధి రాములు రాజేందర్ దేవరాజ్ సాయిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## మోడీ 12 ఏళ్ల పాలనలోఅనేక సంక్షేమ ఫలాలు..

### .ఓబిసిల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్రం అడుగులు

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**నీలగిరి వార్త కరీంనగర్**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా పేద, మధ్యతరగతి , బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక అద్భుతమైన పథకాలను అమలు చేస్తోందని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలన పూర్తయిన సందర్భాన్ని, పురస్కరించుకొని, జన్ కళ్యాణ్ ప్రోగ్రాంలో భాగంగా బిజెపి ఓబీసీ మోర్చా మానకొండూరు అసెంబ్లీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విశ్వకర్మ యోజన లబ్ధిదారులతో శనివారం రోజున తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ లో గల శ్రీ తపాల లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో సమావేశం,మేధావులతో సదస్సు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ఓబిసి వర్గాల పాత్రను గుర్తించిన కేంద్రం, వారి ఆర్థిక, సామాజిక సాధికారత కోసం అనేక ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "పీఎం విశ్వకర్మ యోజన" కులవృత్తులకు కొత్త జీవం పోసిందన్నారు. సంప్రదాయ చేతివృత్తులు చేసుకునే విశ్వకర్మ వర్గాల వారికి ఈ పథకం ఒక వరం లాంటిదన్నారు. కులవృత్తుల వారిని ప్రోత్సహించడానికి కేంద్రం రూ. లక్షల కొద్దీ రుణాలను అతి తక్కువ వడ్డీకే అందిస్తోందని తెలిపారు. కేవలం ఆర్థిక సహాయమే కాకుండా, శిక్షణ, ఆధునిక పనిముట్లు, మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడం ద్వారా వృత్తి కళాకారులను స్వయం సమృద్ధివంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంగా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఓబిసిల సాధికారతకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు.మోడీ సర్కారు అమలు చేస్తున్న పథకాలు కుల, మతాలకతీతంగా ప్రతి అర్హుడికి అందుతున్నాయని చెప్పారు. భారత్‌ను 'వికసిత్ భారత్'గా మార్చే క్రమంలో ఓబిసిల భాగస్వామ్యం కీలకమని, ఆ దిశగా కేంద్రం ఓబిసి రిజర్వేషన్లు, స్కాలర్‌షిప్‌లు, స్వయం ఉపాధి పథకాలను పటిష్టంగా అమలు చేస్తోందని గుర్తు చేశారు.గత పాలకుల విధానాలకు భిన్నంగా, నేడు ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే చేరుతోందని, అవినీతికి ఆస్కారం లేని పారదర్శక పాలనను మోడీ అందిస్తున్నారని ఆయన ఉద్ఘాటించారు.2047 నాటికి భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దే లక్ష్యంగా 12 ఏళ్ల మోడీ ప్రభుత్వ పాలన కొనసాగిందన్నారు.మోడీ పాలనలో భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ నిరంతరం శ్రమిస్తున్నారని, ఆ లక్ష్య సాధనలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రబారి రంగు భాస్కరాచారి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, పుప్పాల రఘు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బెజ్జంకి మండల బిజెపి అధ్యక్షులు కోలిపాక రాజు ,అప్పని తిరుపతి, ఎర్రోజు లక్ష్మణ్, ఇంగ్లీ ప్రభాకర్, మార్కొండ రమేష్ , ఓబిసి మోర్చా మండల కన్వీనర్లు దురశేటి రమేష్, నూనె అంజి, అంబటి స్వామి, అంబటి స్వామి గుంటి మహేష్ ,నూనె అంజి, వంగల ఆంజనేయులు, ఉషా కోయిల రమేష్ అశ్విన్ తేజ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కొరత లేకుండా కేంద్రాల్లో తగిన స్టాక్ ఉండాలి రైతులకు యాప్‌పై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో రైతులకు యూరియా ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో తగిన నిల్వలు ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్, సహకార శాఖ అధికారులతో తన ఛాంబర్ లో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రస్తుతం వర్షాకాల సాగు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన యూరియా, ఇతర ఎరువులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎరువుల సరఫరా, నిల్వలు, పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని,ఎక్కడైనా కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు.రైతులు ఎరువుల లభ్యత, పంపిణీ వివరాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం అందుబాటులో ఉంచిన యాప్‌పై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామ స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఎరువుల పంపిణీలో పారదర్శకత పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో యూరియా నిల్వలు, అవసరాలు, సరఫరా పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్,వ్యవసాయ శాఖ అధికారులు, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు, సహకార శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వివాహా వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజక వర్గంలోని మోత్కురావు పేట గ్రామ మాజీ ఎంపీటీసీ "లోలపు" వారి లింగంపల్లి గ్రామానికి చెందిన "చంద్రగిరి" వారి వివాహా వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సర్పంచులు నాగరాజు,చారి,అనిల్,మధు,పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు,మాజీ వైస్ ఎంపీపీ వంగపెల్లి శ్రీనివాస్, చారి,ప్రభాకర్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెల్మ బాల్ రెడ్డి,సురేష్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, మహేష్ యాదవ్, లింగంపల్లి రాజు,శ్రీనివాస్, ప్రభాకర్,గుడిసె దేవరాజు తదితరులు పాల్గొన్నారు



